www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 310 | బుధవారం 24, జులై 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00





# కొన్ని మెరుపులు.. మరికొన్ని విరుపులు..

- కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలు
- 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్
- వ్యవసారంగానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం
- నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి
- స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు
- మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
- పన్ను ఆదాయంఅంచనా రూ.28.83 లక్షల కోట్లు
- ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
- అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
- అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయింపు
- పోలవరం పూర్తిచేసేందుకు వాగ్దానం
- బీహార్‌లో మౌళిక వసతుల కల్పనలకు కేటాయింపులు
- బంగారం, ఫోన్స్ యాక్సరీస్‌పై సుంకాలు తగ్గింపు

కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన-ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది.



## అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా బడ్జెట్

వివరాలు 2లో..



- రైతులు, పేదలను ఆదుకునేలా ప్రతిపాదనలు
- ప్రధాని మోడీ ప్రశంసలు

# ఎమ్మెల్యే లాస్యనందితకు అసెంబ్లీ నివాళి

- సభలో సంతాప సిఎం రేవంత్ సంతాప తీర్మానం
- ఇలాంటి తీర్మానం ప్రవేశ పెట్టాల్సి రావడం బాధాకరం
- సాయన్న ఆశయాలను ముందుకు తీసుకు వెళతామని ప్రకటన
- కెటిఆర్, పలువురు మంత్రులు తదితరుల సంతాపం

వార్త 2లో



దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు తెలంగాణ శాసనసభ ఘనంగా నివాళి అర్పించింది. బడ్జెట్ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే.. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపంగా సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇలాంటి బాధాకరమైన తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చినందుకు చింతిస్తున్నట్లు చెప్పారు.

## గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నివాళి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు గన్ పార్కు వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జై తెలంగాణ, జోహార్ తెలంగాణ అమరవీరులకు జోహార్.. జోహార్.. అంటూ నినదించారు. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం గన్ పార్కు నుంచి అసెంబ్లీలోకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలం దరూ నడుచుకుంటూ వెళ్లారు. అమరవీరులకు నివాళులర్పించిన వారిలో కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి, పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ముఠా గోపాల్, తలసాని శ్రీనివాస్ యాదవ్, కేపీ వివేకానంద్ గౌడ్, కాలేరు వెంకటేశ్, గంగుల కమలాకర్, మాగంటి గోపీనాథ్, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, అనిల్ జాదవ్, మల్లారెడ్డి, చింతా ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ

### 25వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్న భట్టి

### బిఎసి సమావేశంలో సమావేశాల ఎజెండా ఖరారు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 25వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. 26, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 31వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుపనుంది. బుధవారం పంటల రుణమాఫీపై చర్చ జరగనున్నట్లు సమాచారం. అలాగే జాబ్యాలెండర్‌పైనా కూడా చర్చ జరుగనుంది. బీఏసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు, బీఆర్ఎస్ నుంచి హరీశ్‌రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి బలాల హాజరయ్యారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపట్ల శాసనసభ ఇవాళ సంతాపం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆమె మృతికి సంతాపంగా సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం సభను బుధవారం ఉదయం 10 గంటలకు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు.

# బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష..కక్ష



వార్త 4లో

- తెలంగాణ పదం లేకుండానే బడ్జెట్
- పలుమార్లు ప్రధానికి కలిసి కోరినా గుండుసున్నా
- తెలంగాణపై ఉన్న కక్షను బయట పెట్టుకున్న మోడీ
- పోలవరం కోసం నిధులు ఇచ్చి...పాలమూరుకు ఇవ్వరా
- విభజన చట్టంలో తెలంగాణకు ఎందుకీ అన్యాయం
- తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం
- పార్లమెంటులో ఎంపిలు నిరసన తెలియచేస్తాం
- కిషన్ రెడ్డి రాజీనామా చేసి నిజాయితీ నిరూపించుకోవాలి
- బడ్జెట్ కేటాయింపులపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష తో పాటు కక్షను కూడా ప్రదర్శించారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ ఇంతగా దగా జరగలేదన్నారు. తాము పలుమార్లు ప్రధానిని, కేంద్రమంత్రులను కలసి విన్నివించినా..ప్రధాని మోడీ పెద్దన్నగా అండగా ఉండాలని కోరినా తీవ్ర నిర్లక్ష్యం చూపారని మండిపడ్డారు. దీనిపై రేపటి శాసనసభలో కేంద్రానికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తామని అన్నారు. అలాగే తమ నిరసనలు కొనసాగిస్తా మని అన్నారు. 8 సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజల పట్ల మోడీ కక్ష సాధింపు చర్యలకు దిగారని, ఇందుకు నిరసనగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

వార్త 4లో



## కెసిఆర్ అసెంబ్లీకి వస్తారా..రారా?

ప్రస్తుతం రాజకీయా వర్గాల్లో ఇదే చర్చ

బిఆర్ఎస్ ఎల్పీ భేటీకి ఐదుగురు ఎమ్మెల్యేల డుమ్మా

మరో ఎమ్మెల్సీ చల్లా కూడా గైర్హాజరు

# అన్ని వర్గాలకు మేలు చేకూర్చేలా బడ్జెట్

## రైతులు, పేదలను ఆదుకునేలా ప్రతిపాదనలు

## ప్రధాని మోడీ ప్రశంసలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2024-25 పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. సీతారామన్ పద్దుపై ప్రశంసలు కురిపించారు. మధ్యతరగతి ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు స్పష్టం చేశారు. రైతులు, పేదలను దృష్టిలో పెట్టుకుని నిర్మలా సీతారామన్ ఈ పద్దుని రూపొందించారని వెల్లడించారు. ఈ పద్దుతో యువతకు భారీ స్థాయిలో ఉద్యోగావకాశాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. గత పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని,మధ్య తరగతి వర్గం సాధికారత సాధించే విధంగా ఈ బడ్జెట్ ఉందని తెలిపారు. విద్యారంగంతో పాటు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టినట్టు స్పష్టం చేశారు. ఉద్యోగాల కల్పనలో భాగంగా ఎంఎ÷-లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ని తీసుకురావడం చాలా గొప్ప విషయమని అన్నారు. 'గత పదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ఈ సారి బ్జడెట్ పూర్తిగా మధ్యతరగతి వర్గానికి మేలు చేసే విధంగా ఉంది. విద్య, నైపుణ్యాభివృద్ధిపై బడ్జెట్లో ప్రాధాన్యత దక్కింది. మహిళలు, వ్యాపారులు, ఓ÷ూఓఇలకూ ఊతం అందించే పద్దు ఇది. యువతకు మేలు చేసే విధంగా ప్రత్యేకంగా ఇన్సెంటివ్ స్కీమ్‌ని తీసుకురావడం చాలా గొప్ప విషయం అని అన్నారు. యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్కీమ్‌తో లబ్ది చేకూరుతుందని ప్రధాని వెల్లడించారు. ఈ పథకంలో భాగంగా కొత్తగా ఉద్యోగంలో చేరిన వాళ్లకి ఓ నెల జీతం అడ్వాన్స్‌గా ఇస్తారు. అయితే..ఈ డబ్బుని ఖఈ లో జమ చేస్తారు. రూ.లక్షలోపు జీతం ఉన్న వాళ్లు ఈ స్కీమ్‌కి అర్హులుగా కేంద్రం ప్రకటించింది. దీంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత దేశంలోని బడా సంస్థల్లో పని చేసే విధంగా ఈ స్కీమ్ ప్రోత్సహించనుంది. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరవాత ప్రవేశపెట్టిన తొలి బ్జడెట్ ఇది. ఈ పద్దుపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే...ఐటీ శ్లాబ్‌ల విషయంలో మాత్రం పెద్దగా ఊరట ఏమీ దక్కలేదు.

# అసెంబ్లీ సమావేశాలు కుదించడం సరికాదు

## తక్కువ రోజులు ఉన్నప్పుడు ముందే ప్లాన్ చేయాలి

## బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీలో మాట్లాడాలంటే ఎందుకు జంకుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డిపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఫైర్ అయ్యారు. ప్రతిపక్షాల గొంతు వింటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. ప్రతిపక్షాల దాడి నుంచి తప్పించుకునేందుకే నాలుగు రోజులు అసెంబ్లీ రన్ చేస్తున్నారని ఆరోపించారు. డిమాండ్స్ పై మూడు రోజులు మాత్రమే డిస్కషన్స్ పెట్టారు. 31 లోపు ద్రవ్య వనిమయ బిల్లు పాస్ కావాలంటే బడ్జెట్ సమావాఏశాలు ముందు పెట్టాలని తెలీదా? అని ప్రశ్నించారు. మూడు, నాలుగు రోజులు బడ్జెట్ సెషన్ పెట్టడం అప్రజాస్వామికమన్నారు. మేం 18 అంశాలు వారి దృష్టికి తీసుకెళ్లాం. అందులో ఒకటి, రెండు అంశాలే చర్చకు వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యవసాయం, ఇరిగేషన్, సాగు నీరు, ఉద్యోగాల ఖాళీలు, విద్యా రంగ సమస్యలు, ఇలా 18 రోజులు రోజుకి ఒక్క అంశం మీద చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పునాదుల మీద నడుస్తున్నదని విమర్శించారు. కాగా, ఈ నెల 31వ తేదీ వరకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. 25వ తేదీన బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. 26, 28 తేదీల్లో అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 31వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుపనుంది. రేపు పంటల రుణమాఫీపై చర్చ జరగనున్నట్లు సమాచారం.

# బడ్జెట్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ పెదవి విరుపు

## కాపీ పేస్ట్ బడ్జెట్ అంటూ విమర్శలు

## మిత్రపక్షాలను సంతోష పెట్టే యత్నాలు

## కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టబోయారు

## కాంగ్రెస్ నేతలు రాహుల్, ఖర్గే తదితరుల విమర్శలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ నిప్పులు చెరిగారు. ఇది కుర్చీని కాపాడుకునే బడ్జెట్ అని దుయ్యబట్టారు. ఈబడ్జెట్ తన మిత్రపక్షాలను సంతోషపెట్టేలా ఉందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలను పణంగా పెట్టి.. బడ్జెట్‌లో తమ మిత్రపక్షాలకు బూటకపు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు. తన స్నేహితులను సంతోషపెట్టడం కోసమే ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారని.. దీని నుంచి అదానీ, అంబానీ ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. ఎప్పట్లాగే ఈసారి కూడా సామాన్య భారతీయుడికి ఎలాంటి ఉపశమనం లభించలేదని చెప్పారు. ఇదొక కాపీ పేస్ట్ బడ్జెట్ అని.. కాంగ్రెస్ మేనిఫెస్టో, గత బడ్జెట్‌లను కాపీ కొట్టారని ఎక్స్ వేదికగా ఆయన విమర్శించారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ తరహాలోనే.. దీనిని ఓ కాపీ పేస్ట్ బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మోదీ ప్రభుత్వ కాపీక్యాట్ బడ్జెట్.. కాంగ్రెస్ న్యాయ అజెండాను కూడా సరిగ్గా కాపీ చేయలేకపోయిందని ఖర్గే వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కూటమి భాగస్వాములను మోసం చేసేందుకు, ఎన్డీఏ మనుగడ సాగించేందుకు మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో అరకొర డబ్బులు పంచుతోందని ఆరోపించింది. ఇది దేశ ప్రగతికి ఉద్దేశించిన బడ్జెట్ కాదని.. మోదీ ప్రభుత్వాన్ని కాపాడే బడ్జెట్ అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మరో కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం కూడా ఇదొక కాపీక్యాట్ బ్జడెట్ అని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రసంగంలో భాగంగా కాంగ్రెస్ మేనిఫెస్టోని చదివినందుకు నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలను సెటైరికల్ కామెంట్ చేశారు. అప్రెంటిస్‌షిప్ పథకాన్ని కూడా కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 11వ పేజీ నుంచి తీసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలని బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కాపీ కొట్టిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ సీనియర్ నేతలు శశిథరూర్, పి.చిదంబరం అన్నారు. తమ మేనిఫెస్టో నుంచి నిర్మలా సీతారామన్ 'అప్రంటీస్ స్కీమ్'ను కాపీ కొట్టారని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. నిర్మలా సీతారామన్ 'ఇంటెర్న్‌షిప్ స్కీమ్'ను ప్రకటించారు. ఈ స్కీమ్ కింద ఫార్మల్ సెక్టార్‌లో ఫస్ట్‌టైమ్ ఉద్యోగులకు ఒక నెల వేతనం లభిస్తుంది. ఉద్యోగాన్వేషణలో ఉన్న వారు 500 టాప్-కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయవచ్చు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టే-2024ను ఆర్థిక మంత్రి చదివారని, అందుకు ఆమెను అభినందిస్తున్నానని పి.చిదంబరం సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 30వ పేజీలో పేర్కొన్న ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఇఒఎ)ను నిర్మలా సీతారామన్ బ్జడెట్‌లో చేర్చడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో పేజ్-11లో చెప్పిన 'ఎంప్రటీస్ స్కీమ్'ను కూడా ఆర్థిక మంత్రి బ్జడెట్‌లో ప్రవేశపెట్టారని చెప్పారు. కాంగ్రెస్ మరికొన్ని ఐడియాలను కూడా బ్జడె?ట్‌లో చేర్చారని ఆయన తెలిపారు. అయితే బ్జడెట్‌లో 'ఏంజెల్ టాక్స్'ను నిర్మలా సీతారామన్ రద్దు చేయడాన్ని ఆయన అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లుగా 'ఏంజెల్ టాక్స్'ను రద్దు చేయాలని కోరుతోందని, కాంగ్రెస్ మేనిఫెస్టో 31వ పేజీలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఇదని చెప్పారు. కాగా, సామాన్య ప్రజానీకం సమస్యలపై బ్జడెట్‌లో పరిష్కారం కనిపించలేదని శశిథరూర్ పేర్కొన్నారు. ఎంఎన్‌ఆర్‌ఈజీఏ ఊసే లేదన్నారు. ఆదాయ అసమానతల పరిష్కారానికి బ్జడెట్‌లో చేసింది కూడా చాలా తక్కువ అని అన్నారు. ఏంజెల్ ఇన్వెస్టర్లపై పన్ను రద్దు చేయడాన్ని మాత్రం తాము స్వాగతిస్తున్నట్టు చెప్పారు.

# కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు..

- కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలు
- 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్
- వ్యవసారంగానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం
- నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి
- స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు
- మొత్తం ఆదాయం రూ.32.07 లక్షల కోట్లు
- పన్ను ఆదాయంఅంచనా రూ.28.83 లక్షల కోట్లు
- ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా
- అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లు
- అమరావతి నిర్మాణానికి 15వేల కోట్లు కేటాయింపు
- పోలవరం పూర్తిచేసేందుకు వాగ్దానం
- బీహార్‌లో మౌళిక వసతుల కల్పనలకు భారీగా కేటాయింపులు
- బంగారం, ఫోన్స్ యాక్సరీస్‌పై సుంకాలు తగ్గింపు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**




కొన్ని మెరుపులు..మరికొన్ని విరుపులు.. కొన్ని ఆశలు..మరికొన్ని ఆకాంక్షలతో ఎప్పటిలాగే ఉద్యోగుల ఇన్‌కమ్ ట్యాక్స్‌పై పెద్దగా సడలింపులు లేకుండా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టారు. కేంద్ర ప్రభుత్వం 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో అవకాశాలను సృష్టించడమే లక్ష్యంగా ప్రాధాన్య అంశాలను ఎంపిక చేసుకుంది. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన- నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన- ఆవిష్కరణలు, తయారీ-సేవలు, తర్వాత తరం సంస్కరణలు- ఈ తొమ్మిది అంశాలను ప్రాధాన్యంగా తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతూ.. ఈ అంశాలను ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్ సభలో ప్రవేశ పెట్టారు. తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్‌రూపకల్పన చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, పట్టణాభివృద్ధి, ఇంధన భద్రత, మౌలిక రంగం, పరిశోధన, ఆవిష్కరణలు, తయారీ,సేవలు, తర్వాతతరం సంస్కరణలు.. ఈ తొమ్మిది సూత్రాల ప్రాధాన్యంగా తీసుకుని బడ్జెట్ రూపొందించినట్లు తన ప్రసంగంలో విత్త మంత్రి ప్రకటించారు. ఇక ఈ బడ్జెట్ మొత్తంలో వివిధ రంగాలన్నింటికి కలిపి రూ.48.21 లక్షల కోట్ల కేటాయింపులు చేశారు. అంటే స్థూలంగా బడ్జెట్ పరిమాణం రూ.48.21 కోట్లు. ఇందులో మొత్తం ఆదాయాన్ని రూ.32.07 లక్షల కోట్లుగా, దానిలో పన్ను ఆదాయాన్ని రూ.28.83 లక్షల కోట్లుగా చూపించారు. ఈ ఏడాది ద్రవ్యలోటు 4.9 శాతంగా ఉండవచ్చని అంచనా వేశారు. అప్పులు, పన్నేతర ఆదాయాలు రూ.16 లక్షల కోట్లుగా అంచనా కట్టారు. అదేవిధంగా నూతన పింఛన్ విధానంలో త్వరలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. బడ్జెట్‌లో రైతులు,యువతపై ఎక్కువ దృష్టి పెట్టారు. యూత్ కు 2 లక్షల కోట్లు కేటాయించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. మొబైల్స్, బంగారంపై కస్టమ్స్ డ్యూటీని తగ్గించారు. ఆదాయపు పన్ను శ్లాబులను సవరించారు. అయితే ఉద్యోగస్థులకు పెద్దగా ఉరట కల్పించలేక పోయారు. టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు 12 నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించేనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్న్ షిప్ భత్యంగా నెలకు రూ.5000, వన్ టైమ్ అసిస్టెన్స్ కింద రూ. 6000 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక కంపెనీలు ఇంటర్న్ షిప్ వ్యయంలో 12 శాతం భరించాల్సి ఉంటుంది. బీహార్, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై కూడా దృష్టి సారిస్తామని నిర్మలా సీతారామన్ అన్నారు. బీహార్ లో విమానాశ్రయాలు, మెడికల్ కాలేజ్ లు, క్రీడల మౌలిక వసతులు ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బీహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను అభివృద్ధి పరుస్తామన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి రూ. 15000 కోట్లను కేటాయించారు. మొబైల్ ఫోన్లపై, యాక్సెసరీలపై, ఛార్జర్స్ పై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఉన్నత విద్య, దేశీయ సంస్థలకు రూ. 10 లక్ష ల కోట్లు కేటాయించారు. ఇకపోతే స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) లోటు 4.9 శాతం ఉండగలదన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఆర్థిక లోటుకే చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. వచ్చే రెండేళ్లలో కోటిమంది రైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. కూరగాయల ఉత్పత్తి పెద్దఎత్తున చేపట్టేలా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు భారీగా కేటాయింపులు చేశారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో కోటి మంది రైతులు సేంద్రీయ వ్యవసాయంలోకి ప్రవేశించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యవసాయంలో స్థిరమైన పద్ధతులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, ఉత్పత్తి పెంపుదలపై దృష్టి సారించామని.. ఆ దిశగా కార్యక్రమాలు చేపడతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.అంతేకాదు.. వాతావరణ పరిస్థితులను తట్టుకునే, అధిక దిగుబడినిచ్చే ఉద్యానవన పంటలకు సంబంధించి 109 కొత్త వంగడాలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యసాయ రంగానికి కేటాయించిన రూ. రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రభుత్వం వ్యవసాయానికి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రోత్సహిస్తుందని ప్రకటించారు. ఇక గ్రామీణాభివృద్ధి కోసం రూ. 2.66 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. వ్యవసాయ ఉత్పాదతకు పెంపొందించడానికి, వాతావరణాన్ని తట్టుకోగల రకాలను అభివృద్ధి చేయడానికి వ్యవసాయ పరిశోధన శాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేస్తుందన్నారు. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బ్జడెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. నూనెగింజల ఉత్పత్తి కోసం ఒక వ్యూహాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. రైతుల ఆదాయం పెంచడం, వ్యవసాయ విలువను పెంచడం దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల మద్దతుతో పంట అనంతర కార్యకలాపాలలో పెట్టుబడులను ప్రోత్సహించడం, పాడి రైతులకు సాధికారత, నానో-డిఏపిని అన్ని వ్యవసాయ-వాతావరణ మండలాలకు విస్తరించడం, 5 ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కుల ఏర్పాటు, ఆక్వాకల్చర్‌ను ప్రోత్సహించడానికి బ్లూ ఎకానమీ 2.0 ప్రారంభం, ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన అమలును వేగవంతం చేయడం, 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు కేంద్ర ఆర్థిక మంత్రి. చిన్న రైతును దృష్టిలో ఉంచుకుని ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రోత్సహించడంపై దృష్టి పెట్టారు. చిరు ధాన్యాలను పండించడం, స్టార్టప్‌లను ప్రోత్సహించడంపైనా ఫోకస్ పెట్టింది.భారతదేశ వ్యవసాయ రంగం వారసత్వ సమస్యలలో కొట్టుమిట్టాడు తూనే ఉంది. ఇప్పటికీ దేశ జనాభాలో అధిక శాతం మంది ప్రజలు దీనిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయినప్పటికీ, వ్యవసాయం సమర్థత లోపించి తక్కువ ఆదాయ వృత్తిగా మిగిలిపోయింది. వ్యవసాయ ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు వాణిజ్యీకరణ, వైవిధ్యీకరణ దిశగా పయనించాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నారు. మధ్యతరగతి ప్రజలుపై ప్రధానంగా ఫోకస్ చేయడం జరిగిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దేశ వ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతీ, యువకులకు లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం ఈ రంగాలపై దృష్టి సారిస్తుందని సీతారామన్ చెప్పారు. ఈ రంగాలలో పథకాలు, చర్యలు - ప్రస్తుతం ఉన్నవి, ప్రకటించబోయేవి అన్నింటికి కలిపి ఐదు సంవత్సరాల వ్యవధిలో రూ. 2 లక్షల కోట్ల నిధులను ఖర్చు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. ÷ూనున్న ఐదేళ్లలో 20 లక్షలమందికి నైపుణ్యాభివృద్ధి సంస్థల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలకు అవసరమైన రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. భారతీయ విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు 3 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తామన్నారు. స్వయం ఉపాధి పొందుతున్న చేతివృత్తి మహిళలకు రుణ సాయం పెంచుతున్నట్లు ప్రకటించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఎంఎస్‌ఎంఈ క్లస్టర్లు నూతన సిడ్‌బీ బ్యాంకు బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. ఎగుమతులు, ఎగుమతుల సేవలకు ప్రత్యేక ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 500 పెద్ద కంపెనీల్లో కోటి మంది యువతకు ఉద్యోగాల కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో బీహార్, ఆంధ్రప్రదేశ్‌లకు ఈ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించారు. ఈ నేపథ్యంలో బుద్ధగయ, రాజ్‌గిర్, వైశాలి, దర్భంగాలలో రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. బీహార్‌లో వివిధ రహదారుల ప్రాజెక్టుల కోసం రూ.26,000 కోట్లను బడ్జెట్ ప్రతిపాదించింది. బీహార్‌కు బహుపాక్షిక అభివృద్ధి సంస్థల సహాయంతో ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. బీహార్‌లో విమానాశ్రయాలు, వైద్య కళాశాలలు, క్రీడా మౌలిక సదుపాయాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. బీహార్‌లోని పీర్‌పైంటిలో 2400 మెగావాట్ల కొత్త పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ ప్రాజెక్టులను రూ.21,400 కోట్లతో చేపట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. రాష్ట్ర రాజధాని ఆవశ్యకతను గుర్తించి, బహుపాక్షిక ఏజెన్సీల ద్వారా ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ. 15,000 కోట్లు కేటాయించబడతాయన్నారు. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఈ క్రమంలో బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల సర్వతోముఖాభివృద్ధికి కేంద్రం 'పూర్వోదయ' పథకాన్ని కూడా తీసుకురానుంది.

# ఎమ్మెల్యే లాస్యనందితకు అసెంబ్లీ నివాళి

## సభలో సంతాప సిఎం రేవంత్ సంతాప తీర్మానం

## ఇలాంటి తీర్మానం ప్రవేశ పెట్టాల్సి రావడం బాధాకరం

## సాయన్న ఆశయాలను ముందుకు తీసుకు వెళతామని ప్రకటన

## కెటిఆర్, పలువురు మంత్రులు తదితరుల సంతాపం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు తెలంగాణ శాసనసభ ఘనంగా నివాళి అర్పించింది. బడ్జెట్ సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సభ ప్రారంభం కాగానే.. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపంగా సీఎం రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇలాంటి బాధాకరమైన తీర్మానం ప్రవేశపెట్టాల్సి వచ్చినందుకు చింతిస్తున్నట్లు చెప్పారు. లాస్య నందిత తండ్రి సాయన్న తనకు అత్యంత సన్నిహితులు, ఆప్తులు. చాలా సంవత్సరాలు మేం కలిసి పనిచేశాం. ఎమ్మెల్యేలుగా ప్రజాక్షేత్రంలో పనిచేశాం. సాయన్న కంటోన్మెంట్ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ఆయన మరణించడంతో తండ్రి వారసత్వాన్ని, బాధ్యతలను నెరవేర్చేందుకు ఆయన కుమార్తె లాస్య నందిత ప్రజాజీవితంలోకి వచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కంటోన్మెంట్ ప్రజలు, మహిళల తరపున చిత్తశుద్ధితో పోరాడతారని భావించాం. కానీ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించారు. తలకు తీవ్ర గాయమై చనిపోయారని వైద్యులు చెప్పారు. ఆ కుటుంబానికి ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయి. కంటోన్మెంట్ ప్రజల హృదయాల్లో సాయన్న, లాస్య నందిత శాశ్వతంగా నిలిచిపోతారు. వారు చేయాలనుకున్న పనులను ఈ ప్రభుత్వం పూర్తిచేస్తుంది. ఆమె మృతిపట్ల సంతాపం ప్రకటిస్తున్నాను. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అని సీఎం రేవంత్ చెప్పారు. ఏడాది వ్యవధిలోనే తండ్రీకుమార్తెలు మృతిచెందడం చాలా బాధాకరమని భారాస ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. లాస్య నందిత మృతికి సంతాపంగా శాసనసభలో ప్రవేశపెట్టిన సంతాప తీర్మానంపై ఆయన మాట్లాడారు. సాయన్న మరణించిన తర్వాత ఆ కుటుంబానికి అండగా ఉంటామని అప్పటి సీఎం కేసీఆర్ సభలో హామీ ఇచ్చారు. దాని ప్రకారం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆయన కుమార్తె లాస్య నందితకు అవకాశం కల్పించారు. రాజకీయాలకు అతీతంగా అందరితో సాయన్న కలిసి ఉండేవారు. తండ్రి ఆశీస్సులు, పార్టీ అండతో నందిత బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిచారు. ఆ తర్వాత నల్గొండ జిల్లాలో ఆమె ప్రయాణిస్తున్న వాహనానికి ప్రమాదం జరిగింది. ఆ సమయంలో లాస్య నందిత తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఆ తర్వాత ఆమె ఇంట్లో లిఫ్ట్ ప్రమాదం జరిగింది. అక్కడికి కొద్దిరోజులకే ఓఆర్‌ఆర్‌పై రోడ్డుప్రమాదంలో చనిపోయారు. వరుసగా పగబట్టినట్లే ఈ ఘటనలు జరిగాయి. మంచి వ్యక్తిత్వం, విద్యార్హతలు కలిగిన లాస్య నందిత ప్రజలకు ఎంతో సేవ చేస్తారని భావించాం. ఆ కుటుంబానికి అండగా ఉంటాం అని కేటీఆర్ అన్నారు. కంటోన్మెంట్‌లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత.. తన నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలనే తాపత్రయం, తపన ఆమెలో ఉండేదని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ గుర్తు చేశారు. లాస్య నందిత మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం. సాయన్న తన నియోజకవర్గం పేరుతోనే పిలవబడేవారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఆయన సుపరిచితుడు. అందరితో మంచి సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి. ఆయన బిడ్డలు కూడా ఎంతో చురుకుగా ప్రజాక్షేత్రంలో ఉండేవారు. ప్రజల మన్ననలు పొందారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత అందరిని ప్రత్యక్షంగా కలిసి, మీ అందరి సహకారం, సూచనలు, సలహాలు కావాలని అడిగేది. నియోజకవర్గంలో మంచి పేరు సంపాదించాలని తపనతో ఉండేది ఆమె అని వివేకానంద్ గౌడ్ పేర్కొన్నారు. నేను కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు సాయన్న సీనియర్ ఎమ్మెల్యే. హైదరాబాద్ పరిధిలోని మా 15 మంది ఎమ్మెల్యేల్లో వారు సీనియర్. ప్రభుత్వాన్ని ఈ విధంగా ప్రశ్నలు అడగాలి. ప్రజా సమస్యలు ఇలా లేవనెత్తాలని చెప్పి ప్రోత్సహించారు సాయన్న. సాయన్న ఎంతో అండగా ఉండేవారు. తనకు సాయన్న సహకారం అందించినట్లే నందితకు కూడా సహకారం అందించాలని అనుకున్నాం. కానీ ఆమె మరణించడం బాధాకరం. కవాడిగూడ కార్పొరేటర్‌గా గెలిచినప్పుడు కూడా ఆమె 150 మంది కార్పొరేటర్లతో కూడా మంచి పేరు సంపాదించుకున్నారు. జీహెచ్‌ఎంసీ జనరల్ బాడీ మీటింగ్‌లో కూడా లాస్య నందిత సేవలను గుర్తు చేసుకున్నారు. ఆమె ఎంతో అంకితభావంతో పని చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆమె కుటుంబానికి అండగా ఉంటాం అని ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మన నుంచి దూరం కావడం బాధాకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికైన లాస్య నందిత మృతి చెందడం బాధాకరం. తన తండ్రి సాయన్న ఆశయాలు నెరవేర్చాలని లాస్య నందిత రాజకీయరంగ ప్రవేశం చేశారు. లాస్యనందిత ప్రజా సేవ చేయాలనే ఆత్రుతతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ మనం నుంచి దూరమైంది. అతి చిన్న వయసులో శాసనసభలో అడుగుపెట్టిన నందితకు పెద్దలంటే ఎంతో గౌరవం ఉండేది. నిజంగా హడావిడిగా ఉంటూ సందడి చేసేది ఆమె. నందిత మృతిపట్ల సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పలువురు మంత్రులు, ప్రతిపక్ష నేతలు దివంగత నేత, కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే సాయన్న కుటుంబాన్ని గుర్తుచేసుకున్నారు. ఆమె తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే సాయన్న చనిపోయిన ఏడాదిలోపే లాస్య కూడాచనిపోవడం చాలా బాధాకరం అన్ని విచారం వ్యక్తం చేశారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సభను బుధవారానికి వాయిదా వేసారు.

# యూనియన్‌లతో సంబంధం లేకుండా పని చేసే ప్రతి జర్నలిస్టు హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పనిచేస్తుంది

## రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా యూనిట్ సమావేశం జిల్లా అధ్యక్షుడు పాడేటి అశోక్ అధ్యక్షతన వరంగల్ లో నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జక్కుల విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని చేసే క్రమంలో క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు ఎదురుకుంటున్న రిపోర్టర్లకు బాసటగా యూనియన్ నిలుస్తుందని చిన్న పెద్ద పత్రికలు మీడియా అనే తేడా లేకుండా సమాజంలో నెలకొన్నటువంటి సమస్యలు వెలుగు తీసి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా




సమస్యల పరిష్కారం కోసం సమస్యల పరిష్కారం కోసం సమస్యలు చెప్పుకోలేనటువంటి గొంతుకల గోడు వినిపించడం కోసం పత్రికలు మీడియా పనిచేస్తుందని అటువంటి వారికి ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యల పట్ల యూనియన్ అన్ని విధాల కృషి చేస్తుందని ప్రభుత్వం నుంచి రావలసిన సంక్షేమం అభివృద్ధి ప్రతి జర్నలిస్టుకు దక్కేల జర్నలిస్టు హక్కుల కోసం అక్రిడేషన్లు ఇప్పించడంలో కూడా యూనియన్ కృషి చేస్తుందని ప్రతి ఒక్క రిపోర్టర్ తన సాటి రిపోర్టర్ ను గౌరవించుకునే సంస్కృతిని అలవాటు చేసుకోవాలని అప్పుడే సమాజంలోని ఇతర వర్గాలు కూడా జర్నలిస్టులకు విలువలు ఇస్తాయని విషయాన్ని రిపోర్టర్లుగా గుర్తించాలని ఈ సందర్భంగా జర్నలిస్టులందరికీ సూచించారు యూనియన్లతో సంబంధం లేకుండా ఫెడరేషన్ అన్ని వర్గాల రిపోర్టర్ల కోసం పనిచేస్తుందని ఎక్కడ సమస్య ఉత్పన్నమైన వారి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఫెడరేషన్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా విజయ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా పాతవారికి రెన్యువల్ ఇస్తూ కొత్త వారి సభ్యత్వాలు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి బొట్ల స్వామి దాస్, కోశాధికారి గాయపు రాజిరెడ్డి ,జిల్లా కమిటీ సభ్యులు బావండ్లపల్లి కిరణ్ కుమార్,వెల్ది రాజేందర్,జర్నలిస్టులు డా, పాలడుగుల సురేందర్,కృష్ణ మోహన్,పాషా,షరీఫ్,వివిధ మండలాల జర్నలిస్టులు పాల్గొని తీసుకువచ్చారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ









**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాశిబుగ్గ వివేకానంద కాలనీ లో దొంగతనంషిరిడి కి వెళ్లిన కుటుంబ సభ్యులు ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగలగొట్టిన దుండగులు సుమారు 8 తులాల పైన బంగారం దొంగతనంఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం, విచారిస్తున్న పోలీసులు.

## సీజనల్ వ్యాధుల పట్ల డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

22 డివిజన్ పోచమ్మ మైదాన్ లో అంగన్వాడి సెంటర్ లో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు%% ఎదుర్కుంటున్న ఆరోగ్య సమస్యలు గుర్తించి మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్థానిక 22 వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ వర్షాకాలం లో డెంగ్యూ ,మలేరియా వంటి జ్వరాలు వస్తాయని వివరిస్తూ స్థానిక ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని తెలిపాడు అలాగే అందరూ పరిశుద్ధంగా ఉండాలని తెలియపరిచాడు ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్ కుమార్ ఆశలు వర్కర్లు , అంగన్వాడి టీచర్లు, డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరం ... పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**వరంగల్ , అక్షిత బ్యూరో:**

రాష్ట్ర జిల్లా వినియోగదారుల అధ్వర్యంలో ప్లాస్టిక్ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ నిర్మూలన అవగాహన కరపత్రాలు ఆవిష్కరణ నర్సంపేట ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీ ఏ ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ భక్తితో వినాయకులను పూజించాలి కానీ ఆ పేరుతో ప్రకృతిని పాడు చేయవద్దు అన్నారు. ఇప్పటికే మానవజీవితంతో విడదీయరాని ప్లాస్టిక్ వాడకంతో బాటిల్స్ ,క్యారీ బ్యాగులు గ్లాసులు మొదలైన వాటిలోని ప్లాస్టిక్ నానో పాటికల్స్ మనుషుల శరీరంలో ఒక సంవత్సరానికి పావుకిలో ఇమిడి పోతున్నదని దానివల్ల మనిషి శరీరంలో క్యాన్సర్ , చర్మానికి రక్తానికి ,శ్వాసకోశ సంబంధిత వ్యాధులు రావడం ,అట్లే తల్లిపాలలో కూడా ప్లాస్టిక్ కలుషితమైపోయి శిశువుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుచున్నదని మన సైంటిస్టులు ఎప్పుడో కనిపెట్టారు.దీనికి తోడు వినాయక విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల చెరువులోని చేపలు ఇతర జీవాలు పశుపక్షాదులు ఆ నీటిని వినియోగించుకున్నందుకు చాలావరకు అంతరించి పోతున్నాయి. భయంకరమైన రోగాల బారిన పడుతున్నాయి. కాబట్టి ఈ మాత్రం పర్యావరణాన్ని రాబోయే తరాలకు మనం పరిశుద్ధంగా అందించాలంటే ప్లాస్టిక్



ను గాని ప్లాస్టర్ ప్యారిస్ విగ్రహాలను గాని వాడకుండా ప్రత్యామ్నాయంగా మట్టి విగ్రహాలను ,మట్టిలో కలిసే గుడ్డ సంచులను వాడాలని ప్రజలను కోరుతున్నామన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర క్యాట్కో ఉపాధ్యక్షులు రతన్ సింగ్ ఠాగూర్, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి గిరగాని సుదర్శన్ గౌడ్,తర్వాత ఆర్ డి ఓ ఆఫీస్ సిబ్బంది ,వినియోగదారుల,స్వచ్ఛంద సంస్థల వారందరూ కలిసి కరపత్రాల ఆవిష్కరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ బెజ్జంకి ప్రభాకర్, హనుమకొండ విజిలెన్స్ కమిటీ మెంబర్ బండ కాళిదాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ విజయ రావు, డిప్యూటీ తహసిల్దార్లు కట్ల కిరణ్ ,రాజా రేణుక, సీనియర్ అసిస్టెంట్స్ సంపత్ ,వజీర్ ,రషీద్ ,జూనియర్ అసిస్టెంట్ వినోద్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

తెలంగాణ రాష్ట్ర ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో 26,27,28 తేదీలలో జరగబోయే ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మరిపెడ మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ ఆఫీస్ ఆవరణ యందు నిర్వహించరు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ఎక్స్పో లో మారుతున్న టెక్నాలజీ పై అన్ని కంపెనీల డెమో కెమెరాలు లభిస్తాయని నిపుణుల అధ్యర్యంలో సెమినార్లు జరుగుతాయని ఫోటోగ్రాఫర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు షేక్ ఫక్రుద్దీన్, ప్రధానకార్యదర్శి బాదావత్ భద్రు,కోశాధికారి జాటోతు నరేష్,సీనియర్ ఫోటోగ్రాఫర్స్ షేక్ రహీం,గంధం నర్సయ్య, పగిండ్ల శ్రీను,లింగన్న, అర్జున్, దశరధ, శ్రీకాంత్, రేఖ రమేష్, వెంకన్న,రవి, గణేష్,నరేందర్, మధు,సురేష్ ,మురళి,సుమన్, అరవింద్ పాల్గొన్నారు.

# గల్లీ నుంచి ఢిల్లీ దాకా కుక్కల బెడద!

**ప్రమాదాలకు నిలయంగా కుక్కలు.!**

**గాల్లో కలిసిపోతున్న చిన్నారుల ప్రాణాలు!**

**పట్టించుకోని పాలకులు, అధికారులు!**

**కుక్కలను చంపాలంటున్న ప్రజలు!**

**పర్మిషన్ లేదంటున్న గ్రామపంచాయతీలు !**

**ఈ పాపం ఎవరికి?**





**మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి :**

గ్రామపంచాయతీల లో వీధి కుక్కల బెడద , రోజురోజుకీ పెరిగిపోతుంది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బజారుకెళితే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి. దాడులతో చిన్నారుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న సంబంధిత అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. పాదాచార్యులు, పిల్లలు, వృద్ధులు, ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు సైతం కుక్క కాటుకి బలవుతున్న బాధితులే. కుక్క కాటుకు వైద్యం లేని ప్రాణాంతకమైన రెబీస్ కు వైద్యం లేక ప్రాణాలు వదులుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ముందుగానే వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న పేదలు, మృత్యువాత పడుతున్నారు. వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ఇంటి ముందు పెట్టిన పార్కింగ్ కార్లపై, కార్ల కింద, ఆటోలలో దర్శనమిస్తున్నాయి. యజమానులపై దాడులు చేస్తున్నాయి. ఇప్పటికై నా సంబంధిత అధికారులు కుక్కల బెడద నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. మాడుగులపల్లి నుండి ఆగామోత్కూర్ కు వెళ్లే దా రిలో ఇందుగుల బస్టాండ్ సమీపంలో ద్విచక్ర వాహనాలు వెళ్లేటప్పుడు కుక్కలు ద్విచక్ర వాహనాల వెంబడి పడి ద్విచక్ర వాహనాల ల యజమానుల కింద పడేసిన సంఘటన ఎన్నో ఉన్నాయి.

## జిల్లా గ్రంథాలయం కేంద్రం ను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్.

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

భువనగిరి పట్టణంలోని జిల్లా గ్రంథాలయ కేంద్రం ను తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ సందర్శించి గ్రంథాలయ విద్యార్థులతో మాట్లాడి వారికి కావలసిన అవసరాలను తెలుసుకోని వాటిని త్వరలోనే తీరుస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రటరీ సుదీర్, కౌన్సిలర్ సలావుద్దీన్, శెట్టి బాలయ్య, అవేస్ చిస్టీ, మజర్, అతహర్, తయార్, సాయి కిరణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.





## మహాత్మా గాంధీ యూనివర్సిటీ సెమిస్టర్ ఫలితాలలో సిద్ధార్థ డిగ్రీ కళాశాల విద్యార్థుల విజయదుందుభి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు మహాత్మా గాంధీ యూనివర్సిటీ 2,4,6వ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసింది ఈ ఫలితాలలో సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సిద్ధార్థ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలతో విజయభేరి సాధించారు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులు ఎస్.కె సన బీకాం (సి ఎ) ఫోర్త్ సెమిస్టర్ నందు 10/10 జిపిఎ సాధించారు, ఎస్.కె కౌసర్ 9. 68, ఎం. శృతి 9.44, కే సౌమ్య 9.44, టి. త్రివేణి 9.48, ఎస్. నవ్య 9.40, సిహెచ్. నికిత 9.76, కే. అఖిల 9.48, ఏ. నందిని 9.28, జిపిఏలు సాధించారు ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ ఎం. సైదారావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మా కళాశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలను సాధిస్తున్నారనివారిని.అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాణి అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## బాధితులకు న్యాయం జరుగుతుందని నమ్మకం కలిగించాలి

### వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం మట్టెవాడ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీ ల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచారు.పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి. డి ఫైల్స్, స్థిరస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత



స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తడువుగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, అరెస్ట్ చేసిన ఇతర రాష్ట్రాలకు చెందిన నేరస్థుల సమాచారాన్ని సంబంధిత రాష్ట్రాలకు అందజేయాలని. పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలి. కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ,వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. చివరగా పోలీస్ కమిషనర్



చేతుల మీదుగా స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ గోపి, ఎస్. ఐ లు విఠల్, లచ్చయ్య, తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# ఇ.సి తీరు మారాలి!



ఇటీవల జరిగిన ఎన్నికలలో ఓటింగు, లెక్కింపులకు సంబంధించి సందేహాలు వున్న అభ్యర్థులకు ఇవిఎంలను పరీక్షించుకునే అవకాశం కల్పిస్తున్నట్టు ఎన్నికల సంఘం (ఇ.సి) నోటిఫికేషన్ విడుదల చేసింది. సంబంధిత అభ్యర్థులు తాము కోరుకున్న ఏ పోలింగ్ కేంద్రంలోనైనా మాక్ పోలింగ్, వి.వి ప్యాట్ స్లిప్పుల లెక్కింపు కోరవచ్చునని ప్రకటన చేసింది. అయితే జూన్ నాలుగున ఫలితాలు వెలువడిన వారం రోజులలోగా అభ్యంతరాలు నమోదు చేసిన వారికి మాత్రమే ఆ అవకాశం వుంటుంది. దేశంలో ఎనిమిది మంది అభ్యర్థుల నుంచి అలాంటి అభ్యంతరాలు ఇ.సి కి అందాయి. వాటిలో కాంగ్రెస్, బిజెడి, వైసిపి అభ్యర్థులతో పాటు బిజెపి వారు కూడా వుండటం విశేషం. విజయనగరంలోని బొబ్బిలి నుంచి వైసిపి, చత్తీస్‌గఢ్ లోని కాంకర్‌లో, హర్యానా లోని కర్నాల్, ఫరీదాబాద్‌ల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు ఈ దరఖాస్తులు చేశారు. ఆసక్తికరంగా మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణలలో లోక్‌సభ స్థానాలపై బిజెపి అభ్యర్థులు వెరిఫికేషన్ కోరారు. శాసనసభ పోలింగ్‌కు సంబంధించి ఎ.పి లో రెండు చోట్ల వైసిపి, ఒరిస్సాలో ఒకచోట బిజెడి పరిశీలన కోరాయి. ఓటింగుపై సందేహాలు, ఇవిఎంల లోని మైక్రో చిప్‌లను పరీక్షించుకోవచ్చు, ఒక్కో ఇవిఎంను పరీక్షించుకోవడానికి నలభై వేల రూపాయలు డిపాజిట్ కట్టవలసి వుంటుందని ఇసి తెలిపింది. ఈ ఎనిమిది మంది అభ్యర్థులు మొత్తం 43 పోలింగ్ స్టేషన్లను ఎంపిక చేసుకున్నారు. జూన్ 16వ తేదీన ఇ.సి ఒక బహిరంగ ప్రకటన విడుదల చేస్తూ వారు ఎక్కడైనా ఏ ఇవిఎంనైనా పరీక్షించుకొనేందుకు అవకాశం కల్పించడానికి సిద్ధంగా వున్నట్టు వెల్లడించింది. ఇవిఎంల పనితీరుపై అపోహలకు వాటి సాంకేతికతకన్నా ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరే ఎక్కువ ఆస్కారమిస్తోంది. ఇవిఎంలపై అభ్యంతరాలను, అనుమానా లను తోసిపుచ్చుతూ సుప్రీంకోర్టు ప్రధాన పోలింగ్ కంటే ముందుగా ఏప్రిల్ 26న తీర్పునిచ్చింది. ఎలాంటి సందేహాలకు ఆధారం లేదని అభిప్రాయ పడింది. మహారాష్ట్రలో శివసేన (షిండే) వర్గం అభ్యర్థి నైరుతి ముంబాయి నుంచి కేవలం అయిదు ఓట్ల ఆధిక్యతతో గెలిచారు. అలా గెలిచిన ఆ అభ్యర్థి బావమరిది ఒక కౌంటింగ్ అధికారి ఫోన్‌లో మాట్లాడటం వివాదమైంది. ఫోన్ తీసుకుపోవడం, అధికారి ఫోన్‌లో ఇతరులు మాట్లాడటం నిషిద్ధం గనక కేసు పెట్టారు గాని మరేమీ తప్పు జరగలేదని ఎన్నికల సంఘం ఆగమేఘాల మీద సమర్థించుకుంది. అయితే ఈ క్రమంలో ఓట్ల గోల్‌మాల్ జరిగిందనేది రాహుల్ గాంధీ ఆరోపణ. ఇక్కడ ఇవిఎంలు హ్యాకింగ్ అయ్యాయని కాదు, మానవ పరమైన తగు జాగ్రత్తలు ఇ.సి తీసుకోకపోవడం వల్లే ఇటువంటి అనుమానాలకు ఆస్కారమిస్తోంది. వి.వి ప్యాట్‌లను జత చేయాలని 2013లో సుబ్రహ్మణ్య స్వామి కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. న్యాయంగా స్వేచ్ఛగా ఎన్నికల ప్రక్రియ జరగాలంటే పేపర్ వినియోగంతో పోల్చిచూడటం (పేపర్ ట్రయల్) తప్పనిసరి అని అభిప్రాయపడింది. సాధ్యమైనన్ని ఎక్కువ చోట్ల వి.వి. ప్యాట్ వెరిఫికేషన్ ఏర్పాట్లు జరగాలని 2019లో తీర్పు చెప్పింది. తాను నిర్ణయించిన అయిదు శాతం పోలింగ్ కేంద్రాల్లో మాత్రమే వివి ప్యాట్‌లను వినియోగించాలన్నది ఎన్నికల సంఘం నిర్ణయం.

### కోట్ల ఓట్ల తేడాకు జవాబుదారీ ఏదీ?

స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల సంఘం రాజ్యాంగ విహిత బాధ్యతలను నెరవేర్చి వుంటే ఫలితాలు బిజెపి, ఎన్‌డిఎలకు మరింత ప్రతికూలంగా వుండేవని సిపిఎం కేంద్ర కమిటీ తన ఎన్నికల సమీక్షలో వ్యాఖ్యానించింది. ఎన్నికల సంఘం చాలావరకూ ఎన్‌డిఎ భాగస్వామి పాత్ర పోషించిందని ఆ పార్టీ తీవ్రంగా ఆక్షేపించింది. బిజెపి ఎజెండాను ముందుకు తీసుకుపోవడానికి తోడ్పట్టమే లక్ష్యంగా ఇ.సి వ్యవహరించింది. మోడీతో సహా బిజెపి నేతలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినట్టు ఆధారాలతో సహా కనిపిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వెనుకాడింది. మోడీకి ఇవ్వాల్సిన తాఖీదును బిజెపి అధ్యక్షుడిగా నడ్డాకు పంపి సరిపెట్టడమే గాక దాన్ని అన్ని పార్టీలకూ పంపి తన దోషాన్ని పంచే ప్రయత్నం చేసింది. అంతకంటే దారుణం పోలైన ఓట్ల సంఖ్యా వివరాలు వెల్లడించడానికి నిరాకరిస్తూ ఇ.సి ఎన్నికల వ్యవస్థలో మోసాలు జరిగి వుంటాయనే సందేహాలు పెరగడానికి కారణమైంది. దాని రాజ్యాంగ ప్రతిష్టనూ దెబ్బతీసింది. ఎన్నికలు ముగిసిన తర్వాతనైనా ఈ పరిస్థితిని చక్కదిద్దడా నికి ఇ.సి చర్యలు తీసుకోలేదు. ఇవిఎం లలో నమోదైన ఓట్లకూ లెక్కింపు జరిగిన ఓట్ల సంఖ్యకూ భారీ తేడా ఎందుకు వచ్చిందనేది తేల్చనేలేదు. దేశ వ్యాపితంగా చూస్తే మొత్తం 5.14 కోట్ల ఓట్ల తేడా కనిపిస్తున్నది. దీనికి ఇ.సి నే జవాబుదారీ వహించాలి. అసలు 2019 ఎన్నికల ఓట్ల వివరాలే రెండేళ్ల తర్వాత సవరించడమంటే ఇక వ్యవస్థ విలువేమయ్యేట్టు? అంటే ఇక్కడ రాజ్యాంగ పరంగానూ, రాజకీయ కోణంలోనూ వ్యక్తిగతంగా ఆ యా అధికారులు అంటే కమిషనర్ల పరంగానూ కూడా సవాళ్లు కాదనలేనివి. స్వయంగా తాను సూచించిన కొన్ని తరుణోపాయాల పైన కూడా ఇ.సి పట్టు పట్టకపోవడం వంటివన్నీ ఇ.సి పారదర్శకత లోపాన్ని తెలియజేస్తున్నాయి. అన్నిటినీ కలిపి (మిక్సింగ్) లెక్కపెడితే మంచిదని ఇ.సి నే ఒకప్పుడు సూచన చేసింది. ఇందుకు టోటలైజర్ అనే సాధనం వాడవలసి వుంటుంది. ఇసిఐఎల్ అందులో ఏర్పాటు చేసింది కూడా. మన ఇవిఎంలలో ఆ విధంగా 14 క్లస్టర్ల ఓట్లు కలిపి చూసే అవకాశం వుంటుంది. సంబంధిత అభ్యర్థికి మొత్తం ఓట్లు ఎన్ని వచ్చాయో తెలుసుకోవడానికి ఒక బటన్ నొక్కితే సరిపోతుంది. లా కమిషన్ కూడా ఈ సూచనకు మద్దతునిచ్చింది.ఎన్నికల పారదర్శకత కోసం గట్టిగా మాట్లాడి, అర్ధంతరంగా పదవీ విరమణ చేసిన మాజీ కమిషనర్ అశోక్ లావాసా దీనిపై ఇటీవలే వ్యాసం కూడా రాశారు. టోటలైజర్ వినియోగించే సమయం ఇంకా రాలేదని మొన్నటి ఎన్నికల తర్వాత కూడా ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వ్యాఖ్యానించారు.

# బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష..కక్ష

తెలంగాణ పదం లేకుండానే బడ్జెట్

పలుమార్లు ప్రధానికి కలిసి కోరినా గుండుసున్నా

తెలంగాణపై ఉన్న కక్షను బయట పెట్టుకున్న మోడీ

పోలవరం కోసం నిధులు ఇచ్చి...పాలమూరుకు ఇవ్వరా

విభజన చట్టంలో తెలంగాణకు ఎందుకీ అన్యాయం

తెలంగాణకు అన్యాయంపై అసెంబ్లీలో తీర్మానం

పార్లమెంటులో ఎంపిలు నిరసన తెలియచేస్తాం

కిషన్ రెడ్డి రాజీనామా చేసి నిజాయితీ నిరూపించుకోవాలి

బడ్జెట్ కేటాయింపులపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష తో పాటు కక్షను కూడా ప్రదర్శించారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఎప్పుడూ ఇంతగా దగా జరగలేదన్నారు. తాము పలుమార్లు ప్రధానిని, కేంద్రమంత్రులను కలసి విన్నివించినా..ప్రధాని మోడీ పెద్దన్నగా అండగా ఉండాలని కోరినా తీవ్ర నిర్లక్ష్యం చూపారని మండిపడ్డారు. దీనిపై రేపటి శాసనసభలో కేంద్రానికి వ్యతిరేకంగా తీర్మానం చేస్తామని అన్నారు. అలాగే తమ నిరసనలు కొనసాగిస్తా మని అన్నారు. 8 సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజల పట్ల మోడీ కక్ష సాధింపు చర్యలకు దిగారని, ఇందుకు నిరసనగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం మంత్రులు పొన్నం పరభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు తదితరులతో కలసి కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణ అనే పదాన్నే నిషేధించారని మండిపడ్డారు. 'మా ప్రభుత్వంలోని మంత్రులు 18 సార్లు దిల్లీకి వెళ్లారు. తెలంగాణకు అవసరమైన నిధులు ఇవ్వాలని స్వయంగా నేను ప్రధానికి విజ్ఞప్తి చేశా. కానీ, తెలంగాణ పదం పలకడానికి కేంద్రం ఇష్టపడటం లేదు. మొదటి నుంచి ప్రధాని మోదీ తెలంగాణ పట్ల కక్ష కట్టారు. ఇప్పటి వరకు ఆర్‌ఆర్‌ఆర్‌కు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఏ రంగానికీ సహకారం అందించలేదు. వికసిత్ భారత్‌లో తెలంగాణ భాగం కాదని ప్రధాని అనుకుంటున్నారు. బడ్జెట్‌లో బిహార్, ఏపీని మాత్రమే పట్టించుకున్నారు. ఇతర రాష్ట్రాలను పట్టించుకోలేదు. 8 సీట్లు ఇచ్చి తెలంగాణ ప్రజలు భాజపా పట్ల వివక్ష చూపలేదు. 8 సీట్లు ఇవ్వడం వల్లే మోదీ ప్రధాని కుర్చీలో ఉన్నారు. తెలంగాణకు ఐఐఎం ఇవ్వలేమని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లేఖ రాశారు. అలాంటప్పుడు కేంద్రమంత్రిగా కిషన్‌రెడ్డి ఎందుకు కొనసాగుతున్నారు? కేంద్రమంత్రి పదవి కోసం కిషన్‌రెడ్డి.. తెలంగాణ హక్కులను మోదీ వద్ద తాకట్టుపెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు. పోలవరానికి నిధులిచ్చిన కేంద్రం.. పాలమూరు-రంగారెడ్డికి ఎందుకు నిధులు ఇవ్వట్లేదు?తెలంగాణపై కేంద్రం చూపించే వివక్ష మంచిది కాదు'అని సీఎం రేవంత్ అన్నారు. తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపిందని మండిపడ్డారు. తెలంగాణపై కేంద్రం కక్ష సాధించినట్లుందని.. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ' ప్రధాని తెలంగాణకు వస్తే స్వాగతం పలికి పెద్దన్న పాత్ర పోషించమని అడిగాను. పెద్దన్నలా ఉండాల్సిన ప్రధానికి ఇది సరికాదు. ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని నిధులు అడిగాం. ప్రధాని మోదీని నేనే మూడుసార్లు కలిసి అడిగాను. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను మెరుగుపరుద్దామని ప్రధానితో చెప్పాను. అయినా తెలంగాణకు అన్యాయం జరిగింది. మా మంత్రులు కూడా కేంద్ర మంత్రులను కలిశారు. 18 సార్లు ఢిల్లీ వెళ్లి నిధులు ఇవ్వాలని కోరాం.. తెలంగాణ ఏర్పాటు పట్ల మోదీకి ఉన్న కక్షను మరోసారి చాటారు' అని రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఎన్నిరకాలుగా కేటాయింపులు చేయాలో అన్ని రకాలుగా కేటాయించారు. ఏపీకి ఎందుకు నిధులు ఇస్తున్నారు..? అని మేం అడగడం లేదు. పునర్విభజన చట్టంలో పేర్కొన్నట్టు ఏపీకి నిధులు కేటాయించారు. తెలంగాణ విషయంలో ఇంత కక్ష ఎందుకు?. గుజరాత్‌కు ఎలా నిధులు కేటాయించారో,మూసీకి అలా నిధులు కేటాయించామని ప్రధాని మోదీని అడిగాను. హైదరాబాద్‌కు నిధులు ఇస్తే దేశ ఎకానమికి ఉపయోగపడుతుందని మోదీకి వివరించాను. పదేండ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఐటీఐఆర్ కారిడార్ మరుగున పడింది. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ స్లోగన్ బోగస్ అని బీజేపీ నిరూపించింది. వికసిత్ భారత్‌లో మా రాష్ట్రం ఉండదా?' అని కేంద్రంపై రేవంత్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'కేంద్ర బడ్జెట్ కుర్చీ బచావో బడ్జెట్‌లాగా ఉంది. ఇంత కక్షపూరిత బడ్జెట్ గతంలో ఎప్పుడూ లేదు. తెలంగాణ ఓట్లు, సీట్లు మాత్రమే బీజేపీకి కావాలని ఎన్నికల ముందే చెప్పాను. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించి మోదీ మంత్రివర్గం నుంచి తప్పుకోవాలి. ప్రతి రాష్ట్రంలో ఐఐఎం ఉంది. తెలంగాణకి ఇవ్వండి అని లేఖ రాశాను. తెలంగాణకు ఐఐఎం ఇవ్వము అని ధర్మేంద్ర ప్రధాన్ మూడు రోజుల క్రితం లేఖ రాశారు. కేంద్ర బడ్జెట్ ఏపీ, బీహార్ కోసమే పెట్టినట్టు ఉంది. కుర్చీ లాలూచీలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. మా ఎంపీలతో పార్లమెంట్‌లో నిరసన తెలియచేస్తాం. తెలంగాణకి అన్యాయం జరుగుతుంటే తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు చూస్తూ ఊరుకోరు. ఏపీ పునర్విభజన చట్రంలో ఏపీకి ఇవ్వాల్సిన అంశాలతో పాటు తెలంగాణకి ఇవ్వాల్సిన అంశాలు ఉన్నాయి. బడ్జెట్ సవరించే అవకాశం ఉంది. బడ్జెట్ సవరించి మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఫార్మా విలేజ్ నిర్మాణం కోసం నిధులు ఇవ్వాలి. బీజేపీ చేతకానీ తనం, బానిస మనస్తత్వం వల్ల తెలంగాణ అన్యాయం అవుతోంది' అని కేంద్రంపై రేవంత్ మండిపడ్డారు.

# హక్కుల కోసం కేంద్రంపై పోరాటం

ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చకు సానుకూలం

మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర ప్రయోజనాలు, హక్కులను కాపాడుకోవడంలో కేంద్రంపై పోరాటం చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాజకీయ కోణంలో రాష్ట్రానికి అన్యాయం చేయొద్దని కోరారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చకు ప్రభుత్వం వెనక్కిపోదని స్పష్టం చేశారు. జూలై 31తేదీ లోగా బడ్జెట్‌కు సంబంధించి అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లు పెట్టాలని నిర్ణయించినట్లు.. ఆ లోపు బిల్లును పెట్టకుంటే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చర్చకు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వం స్పీకర్‌ని కోరిందని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు ఎక్కువ రోజులు జరపాలని ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావుకి అసెంబ్లీ ప్రొసీడింగ్స్ అన్నీ తెలుసునని అన్నారు. తిమ్మిని బమ్మిని చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు చూస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సమయం ఉన్నా 8 రోజుల కన్నా ఎక్కువ రోజులు అసెంబ్లీని జరపలేదని చెప్పారు. తమ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించదని స్పష్టం చేశారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే ఆచరణతో ముందుకు పోతున్నామని అన్నారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్‌దే తుది నిర్ణయమని చెప్పారు. ప్రతిపక్షాలు ఇచ్చిన అంశాలపై స్పీకర్ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు. లా అండ్ ఆర్డర్ , రుణమాఫీ, స్థానిక సంస్థలపై మాట్లాడే హక్కు బీఆర్‌ఎస్‌కు లేదని చెప్పారు. రైతు సమస్యలంటూ బీజేపీ మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. తెలంగాణ అవసరాల దృష్ట్యా ఎక్కువ నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. తెలంగాణకు చట్ట ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధించటంలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. నిధుల విషయంలో కేంద్రంపై పోరాటం చేస్తామని అన్నారు. విభజన చట్టానికి సంబంధించి ఏపీకి ఇచ్చిన ప్రాధాన్యత తెలంగాణకు కూడా ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.



తెలంగాణపై కేంద్రం చిన్న చూపు చూస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి నిధుల విషయంలో కేంద్రంపై బీజేపీ నేతలు ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రతిపక్షం అడిగిన ప్రతి అంశంపై చర్చిస్తామని అన్నారు. ప్రధాని నరేంద్రమోదీని సీఎంచ రేవంత్‌రెడ్డి కలిస్తే బీజేపీకి దగ్గర అయినట్టు కాదని తేల్చిచెప్పారు. బీజేపీ, బీఆర్‌ఎస్ రెండు పార్టీలు కలిసినట్టు బీజేపీ, కాంగ్రెస్ కలవదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

# కెసిఆర్ అసెంబ్లీకి వస్తారా..రారా?



ప్రస్తుతం రాజకీయా వర్గాల్లో ఇదే చర్చ

బిఆర్ఎస్ ఎల్పీ భేటీకి ఐదుగరు ఎమ్మెల్యేల డుమ్మా

మరో ఎమ్మెల్సీ చల్లా కూడా గైర్హాజరు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా..? లేదా..? అన్నది హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ సారి అసెంబ్లీకి వస్తారని జోరుగా ప్రచారం జరిగింది. మంగళవారం సమావేశాలు ప్రారంభమయ్యాయి. బీఏసీ సమావేశానికి ఆయనే హాజరవుతారని అంతా భావించారు. అయితే బీఆర్‌ఎస్ తరఫున మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు. సమావేశాల ఎజెండాపై చర్చించారు. అయితే కేసీఆర్ మాత్రం మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్‌ఎస్ ఎల్పీ సమావేశానికి హాజరై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. కొందరు పార్టీ నేతలు మాత్రం బడ్జెట్ రోజు అసెంబ్లీకి వస్తారని చెబుతున్నారు. అయితే హరీశ్ రావు మీడియాతో చేసిన చిట్ చాట్ లో కేసీఆర్ అసెంబ్లీకి వస్తారో లేదో..? చెప్పం.. అది మా స్ట్రాటజీ అంటూ దాటవేశారు. మధ్యాహ్నం తర్వాత తెలంగాణ భవన్ లో ఎల్పీ మీటింగ్ నిర్వహించిన కేసీఆర్ తొమ్మిది అంశాలపై సభలో చర్చించాలని సూచించారు. అయితే ఈ సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అనారోగ్యం కారణంగా గైర్హాజరయ్యారు. ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న ఆలస్యంగా సమావేశానికి వచ్చారు. స్వయంగా పార్టీ చీఫ్ కేసీఆర్ హాజరైన సమావేశానికి ఐదుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు డుమ్మా కొట్టడం బీఆర్‌ఎస్ పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యేలు మాణిక్యరావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ గౌడ్ తోపాటు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి డుమ్మాకొట్టారు. సమావేశానికి హాజరుకాని వారు పార్టీ మారుతున్నారా ఏంటీ అనే సందేహాలు, చర్చ మొదలైంది.



అయితే, ఎల్పీ సమావేశానికి గైర్హాజరైన వారిలో కొందరు పార్టీ మారబోతున్నట్లు గత కొంత కాలంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ అధ్యక్షన జరిగిన బీఆర్ ఎస్ ఎల్పీ సమావేశానికి

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# రికార్డులపై కన్నేసిన రోహిత్ శర్మ

**అక్షిత ప్రతినిధి :**

తన కెప్టెన్సీతోనే కాదు, బ్యాటింగ్‌తోనూ అదరగొట్టిన రోహిత్ శర్మ.. టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టును ఛాంపియన్‌గా మార్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం విశ్రాంతిలో ఉన్న హిట్‌మ్యాన్.. మళ్లీ యాక్షన్‌లోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. శ్రీలంకతో వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా మరోసారి ఫ్యాన్స్‌ను కనువిందు చేసేందుకు రెడీ అవుతున్నాడు. రోహిత్, ఇతర సీనియర్ ఆటగాళ్లు సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో నేరుగా ఆడతారని ఇంతకుముందు వినిపించాయి. కానీ, అలా జరగలేదు. రోహిత్‌తో పాటు విరాట్ కోహ్లీ కూడా శ్రీలంక సిరీస్‌లో భాగమయ్యాడు. శ్రీలంక పర్యటనలో, భారత్ మొదట జులై 27 నుంచి 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆడాల్సి ఉంది. ఆ తర్వాత %ాణ×% మ్యాచ్‌లు ఉంటాయి. ఆగస్టు 2 నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానుండగా, రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ సిరీస్‌లో, అతను కొన్ని భారీ రికార్డులను సృష్టించే అవకాశం ఉంటుంది. వన్డే ఫార్మాట్‌లో రోహిత్ శర్మ అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌గా పేరుగాంచాడు. ఈ ఫార్మాట్‌లో అతని పేరిట మూడు డబుల్ సెంచరీలు కూడా ఉన్నాయి. ఇప్పటివరకు తన వన్డే కెరీర్‌లో,



రోహిత్ 262 మ్యాచ్‌లలో 49.12 సగటుతో 10709 పరుగులు చేశాడు. టీమ్ ఇండియా తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో ఉన్నాడు. శ్రీలంక సిరీస్‌లో అతను ఐదో స్థానం సాధించే అవకాశం ఉంది. ఎందుకంటే ఈ స్థానంలో ఉన్న రాహుల్ ద్రవిడ్ పేరులో 10768 పరుగులు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితిలో, రోహిత్‌ను అధిగమించడానికి 59 పరుగులు మాత్రమే కావాలి. వన్డేల్లో భారత జట్టు తరపున అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్ల గురించి మాట్లాడుకుంటే, ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (18426) మొదటి స్థానంలో, విరాట్ కోహ్లీ (13848) రెండవ స్థానంలో, సౌరవ్ గంగూలీ (11221) మూడవ స్థానంలో ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా హిట్‌మ్యాన్ ఇప్పటికే రికార్డు సృష్టించాడు. అదే సమయంలో, ఇప్పుడు అతను కెప్టెన్‌గా కూడా ఈ ఘనత సాధించే అవకాశం ఉంది. శ్రీలంకతో జరగనున్న వన్డే సిరీస్‌లో రోహిత్ 3 సిక్సర్లు బాదిన వెంటనే మొదటి స్థానాన్ని ఆక్రమిస్తాడు. ప్రస్తుతం రోహిత్ పేరిట 231 సిక్సర్లు ఉన్నాడు. అగ్రస్థానంలో ఉన్న ఇయాన్ మోర్గాన్ 233 సిక్సర్లు కొట్టాడు.

# ప్రాక్టీస్ మొదలుపెట్టిన టీమిండియా

**అక్షిత ప్రతినిధి :**

మూడు టీ20ల అంతర్జాతీయ సిరీస్ కోసం టీమిండియా శ్రీలంక చేరుకుంది. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టు జూలై 22న శ్రీలంకకు చేరుకుంది. ఈ క్రమంలో.. ఈరోజు నుంచి భారత జట్టు ప్రాక్టీస్ సెషన్‌లను ప్రారంభించింది. ఇదిలా ఉంటే.. టీమిండియా కొత్త ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కి ఇది మొదటి అసైన్‌మెంట్. అలాగే.. టీ20 కెప్టెన్‌గా పూర్తి బాధ్యతలు చేపట్టిన సూర్యకుమార్ యాదవ్?కు కూడా ఇది మొదటి టూర్. టీమ్ ఇండియా ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2024 టైటిల్‌ను గెలుచుకున్న సంగతి తెలిసిందే.. అనంతరం.. రవీంద్ర జడేజాతో పాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టీ20 ఇంటర్నేషనల్ నుండి రిటైర్మెంట్ ప్రకటించారు. కాగా.. టీ20 ప్రపంచకప్‌లో టీమిండియాకు హార్దిక్ పాండ్యా వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే శ్రీలంక పర్యటనకు భారత జట్టును ప్రకటించగానే.. కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్‌కు అప్పగించారు. వాస్తవానికి. హార్దిక్ పాండ్యా గాయం కారణంగా చాలా కాలంగా క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. అందువల్ల సూర్యనే కెప్టెన్సీకి ఉత్తమ ఎంపికగా భావించారు. ఇదిలా ఉంటే.. టీ20 ప్రపంచ కప్ తర్వాత, టీమిండియా ఐదు మ్యాచ్‌ల టీ20 ఇంటర్నేషనల్ సిరీస్ ఆడేందుకు జింబాబ్వేకు వెళ్లింది. ఆ పర్యటనలో జట్టులోని చాలా మంది సీనియర్ ఆటగాళ్లకు రెస్ట్ ఇచ్చారు. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో జింబాబ్వేలో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 4-1తో కైవసం చేసుకుంది. భారత్ వర్సెస్ శ్రీలంక టీ20 ఇంటర్నేషనల్ సిరీస్.. జూలై 27 నుండి జూలై 30 వరకు పల్లెకెలెలో జరగనుంది. ఈ సిరీస్‌లో మొదటి రెండు మ్యాచ్‌లు జూలై 27, 28 తేదీల్లో జరగనుండగా.. చివరి మ్యాచ్ జూలై 30న జరగనుంది. ఆ తర్వాత భారత్-శ్రీలంక మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కూడా జరగనుంది.



# బౌలర్‌పైనే తొలి వేటు వేయనున్న కావ్య మారన్

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు పలు స్టార్ ప్లేయర్స్ గురించి ఆసక్తికరమైన విషయాలు ఎన్నో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ తరుణంలో ఐపీఎల్ 2024 రన్నరప్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తమ స్టార్ బౌలర్ ఉమ్రాన్ మాలిక్‌ను వచ్చే సీజన్‌కు ముందే విడుదల చేయాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. 2021లో సన్‌రైజర్స్ తరపున ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు ఉమ్రాన్. తన వేగంతో అందరిని ఆకట్టుకున్నాడు. ఇక ఆ తర్వాతి సీజన్‌కు ఈ రైట్ ఆర్మ్ సీమర్‌ను రూ. 4 కోట్లు పెట్టి మరీ తమ దగ్గర అట్టిపెట్టుకుంది హైదరాబాద్ ఫ్రాంచైజీ. భువనేశ్వర్ తర్వాత తమ జట్టుకు ప్రధాన సీమర్‌గా ఉమ్రాన్ మాలిక్‌ను తీర్చిదిద్దింది %ూ=ఎ. %అయితే ఉమ్రాన్ మాలిక్ ప్రదర్శన గడి తప్పింది. దీంతో ఈ 'జమ్మూ ఎక్స్‌ప్రెస్' ఫాస్ట్ బౌలర్‌కు ఐపీఎల్ 2024లో కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే అవకాశం దొరికింది. ఇక ఇప్పుడు అందుతున్న సమాచారం ప్రకారం.. చాలా జట్లు ఉమ్రాన్ మాలిక్‌ను ఐపీఎల్ 2025 మెగా వేలంలో కొనుగోలు చేసేందుకు ఆసక్తిని కనబరుస్తున్నాయని జాతీయ క్రికెట్ మీడియా పేర్కొంది. లైన్ అండ్ లెంగ్త్‌లో ఇప్పటికీ అదే స్పీడ్



చూపిస్తోన్న ఉమ్రాన్ మాలిక్. ఎకానమీ విషయంలోనే పేలవం అవుతూ వస్తున్నాడు. దీని వల్లే ఫ్రాంచైజీలు అతడ్ని సీజన్‌లో ఎక్కువ మ్యాచ్‌లు బెంచ్‌కే పరిమితం చేస్తున్నాయ్. ఉమ్రాన్ మాలిక్ ఐపీఎల్ కెరీర్‌ను పరిశీలిస్తే.. 2021లో %ూ=ఎ% తరపున అరంగేట్రం చేసిన ఈ రైట్ ఆర్మ్ సీమర్.. ఆ సీజన్‌లో మూడు మ్యాచ్‌లు ఆడి.. రెండు వికెట్లు తీశాడు. 2022 ఉమ్రాన్ మాలిక్‌కు అత్యుత్తమ ఐపీఎల్ సీజన్. అతడు 14 మ్యాచ్‌ల్లో 22 వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత 2023 ఐపీఎల్ సీజన్ నుంచి మాలిక్ పతనం ప్రారంభమైంది. గత రెండు సీజన్‌లలో అతడికి కేవలం 9 మ్యాచ్‌లు మాత్రమే ఆడే అవకాశం దక్కింది. కాగా, ఉమ్రాన్‌ను విడుదల చేస్తే.. %ూ=ఎ%కి ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందుగా రూ. 4 కోట్లు లాభం అని చెప్పొచ్చు. ఇక బీసీసీఐ.. నెక్స్ట్ సీజన్ కోసం ఫ్రాంచైజీ శాలరీ క్యాప్‌ను రూ. 90 కోట్ల నుంచి రూ. 120 కోట్లకు పెంచవచ్చునని టాక్.

# మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన, ఇంధన భద్రతకు ప్రాధాన్యత

**- బడ్జెట్‌పై సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ) ప్రెసిడెంట్, శ్రీ సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖౌరీ**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి కల్పన, ఇంధన భద్రతకు ప్రాధాన్యతతో ఆర్థిక వృద్ధికి దోహదపడనుందని సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ) ప్రెసిడెంట్, శ్రీ సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ నీరజ్ అఖౌరీ తెలిపారు. ప్రపంచ అనిశ్చితులు, ద్రవ్యోల్బణం నేపథ్యంలో యూనియన్ బడ్జెట్ 2024-25 రూపాంతరం చెందిందన్నారు. 11 లక్షల కోట్ల మూలధన వ్యయం ప్రకటన, వివిధ ముఖ్యమైన ప్రాజెక్టులు, కేటాయింపుల ద్వారా భారతదేశ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తుందని తెలిపారు. ఇది నిస్సందేహంగా సిమెంట్, ఇతర నిర్మాణ సామగ్రికి డిమాండ్‌ను పెంచుతుందన్నారు. ఇది వివిధ రంగాలలో భారతదేశ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి బడ్జెట్ సమగ్ర, వ్యూహాత్మక విధానాన్ని వివరిస్తుందని తెలిపారు. సిమెంట్ పరిశ్రమ భారత ప్రభుత్వ నికర సున్నా లక్ష్యాలకు అనుగుణంగా ఉందన్నారు. 'పెర్ఫార్మ్, అచీవ్ అండ్ ట్రేడ్' మోడ్ నుంచి 'ఇండియన్ కార్బన్ మార్కెట్' మోడ్‌కి మారడానికి 'హార్డ్ టు అబేట్' పరిశ్రమల కోసం పరివర్తన రోడ్‌మ్యాప్ స్వాగతించదగిన దశ అన్నారు. రోడ్‌మ్యాప్ భారతదేశం ఇంధన మౌలిక సదుపాయాలను మరింత పెంచుతుందన్నారు.

పునరుత్పాదక ఇంధన స్వీకరణను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ బడ్జెట్ ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం రెండింటికీ విజయం అన్నారు. సిమెంట్ పరిశ్రమ దేశం అభివృద్ధి ప్రయాణంలో కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సిమెంట్ తయారీదారుల సంఘం (సీఎంఏ) వైస్ ప్రెసిడెంట్, జేఎస్డబ్ల్యు సిమెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పార్థ్ జిందాల్ మాట్లాడుతూ బడ్జెట్ ఒక బలమైన, స్థితిస్థాపక ఆర్థిక వ్యవస్థకు మార్గం సుగమం చేస్తుందన్నారు. ఇది సమానమైన, స్థిరమైన వృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఉపాధి, నైపుణ్యం, పట్టణాభివృద్ధిపై దాని దృష్టి సమ్మిళిత వృద్ధికి ఒక ముఖ్యమైన అడుగు అన్నారు. స్కిల్లింగ్, ఎంప్లాయ్‌మెంట్ లింక్డ్ ఇన్సెంటివ్‌లకు ప్రాధాన్యతనిస్తూ.. ప్రధానమంత్రి ప్యాకేజీ, శ్రామిక శక్తి సామర్థ్యాలను మరింత మెరుగుపరచడమే కాకుండా సిమెంట్ రంగంలో కొత్త ఉద్యోగావకాశాలను కూడా సృష్టిస్తుందని తెలిపారు. సిమెంట్ పరిశ్రమలో కొత్త సాంకేతికతలకు అనుగుణంగా నైపుణ్యం గల శ్రామికశక్తి అవసరమన్నారు. విద్య, ఉపాధి, నైపుణ్యత కోసం రూ. 1.48 లక్షల కోట్ల కేటాయింపు సిమెంట్ పరిశ్రమకు సమర్థవంతంగా దోహదపడే నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని సృష్టించడంపై భారీ ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు. ఉపాధి కల్పనలో సిమెంట్ పరిశ్రమ ప్రధాన దోహదకారి అన్నారు. సిమెంట్ పరిశ్రమ ఈ బడ్జెట్‌ను స్వాగతిస్తుందన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# ఫోన్ నంబర్ అవసరం లేకుండా త్వరలో వాట్సాప్ చాటింగ్.. !

ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ యూజర్ల సౌకర్యార్థం రోజుకు ఫీచర్ తీసుకొస్తున్నది. తాజాగా యాప్ కోర్ ఫీచర్‌లో కీలక మార్పు తీసుకు రాబోతున్నది. సాధారణంగా మొబైల్ ఫోన్ ఆధారంగా వాట్సాప్ పని చేస్తుంది. కానీ ఇప్పుడు ఆ అవసరం లేదని వాబీటా ఇన్ఫో చెబుతోంది. యూజర్లు తమ ప్రొఫైల్స్ కోసం విశ్వజనీన యూజర్ నేమ్ క్రియేట్ చేసుకుని వాట్సాప్ అకౌంట్ ఓపెన్ చేయొచ్చు. ఈ యూజర్ నేమ్స్ తో ప్రతి ఒక్కరూ తమ వాట్సాప్ ఖాతాలను తెరవడంతోపాటు వాటిల్లో చాటింగ్ చేయొచ్చు. అయితే, ఇది ప్రస్తుతానికి వాట్సాప్ వెబ్ యూజర్లకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. అభివృద్ధి దశలో ఉన్న ఈ ఫీచర్ రిఫైన్ చేసిన తర్వాత వాట్సాప్ వెబ్ న్యూ ఇంటర్ ఫేస్‌ను ప్రదర్శిస్తుంది. ఫోన్ నంబర్ షేర్ చేయకుండానే ఆన్‌లైన్‌లో యూజర్లు అనేబుల్ చేసుకోవడానికి, ఇతరులతో కనక్ట్ కావడంలో ప్రైవసీకి ప్రాధాన్యం కల్పిస్తారు. కొత్తగా క్రియేట్ చేసుకునే యూజర్ నేమ్ వల్ల ప్రైవసీకి అదనపు లేయర్ కానున్నది. అటుపై మీ వ్యక్తిగత సమాచారానికి మరింత రక్షణ లభిస్తుందని చెబుతున్నారు. ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్న ఈ ఫీచర్.. త్వరలో యూజర్లకు అందుబాటులోకి రానున్నది.



# రైతు భీమా దరఖాస్తుల చివరి తేది ఆగస్టు 31 వరకే

- అర్హులైన ప్రతి ఒకరు దరఖాస్తు చేసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ మాజీ డిప్యూటీ సర్పంచ్ ఎం.ఏ అజీజ్



**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి :**

రైతు భీమా దరఖాస్తుల గడువు ఆగస్టు 31వ తారీకు వరకేనని వెల్జాల్ మాజీ డిప్యూటీ సర్పంచ్ ఎం.ఏ అజీజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు మరియు రైతు భీమాకు కావలసిన డాక్యుమెంట్స్ పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డ్, మీ యొక్క నామిని ఆధార్ కార్డు జిరాక్స్ జతపరిచి వ్యవసాయ విస్తరణ అధికారి ఏ,ఈ, ఓ కి గ్రామంలో రైతు వేదికలో అందజేసి రైతు బీమా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మాజీ డిప్యూటీ సర్పంచ్ ఎం ఏ అజీజ్ తెలియజేశారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపు శూన్యం

## కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి




**కొత్తగూడెం,అక్షిత ప్రతినిధి.**

రూ. 48,21,000 కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారని, బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరమని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానేనని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో దాదాపు 35 హామీల పైన నిర్ణయం తీసుకోవాలని గతంలో కేసీఆర్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారని, అనేక సార్లు అభ్యర్థిస్తూ లేఖలు కూడా రాశారని అయినా పట్టించుకోలేదన్నారు.ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదని, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హెూదా ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు వెళ్లి ఢిల్లీలో అడిగిన వాటిని కూడా పట్టించుకోలేదన్నారు.తెలంగాణలో 16 స్థానాలను బీజేపీ, కాంగ్రెస్ వంటి జాతీయ పార్టీలకు ఇస్తే ఏం జరిగిందో తెలంగాణ ప్రజలు ఆలోచించాలని, 16 స్థానాలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు, బీహార్‌కు దక్కిన నిధులను చూసైనా తెలంగాణ ప్రజలు ఆలోచించాలన్నారు. పార్లమెంట్లో కూర్చున్న బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులు ఒక్క మాట కూడా పార్లమెంట్లో మాట్లాడలేదన్నారు.ఇదే గులాబీ కండువా కప్పుకున్న ఎంపీలు పార్లమెంట్లో గనుక ఉంటే కేంద్ర వ్యతిరేక వైఖరిని గట్టిగా వ్యతిరేకించే వాళ్ళని, 8 మంది ఎంపీలను ఇచ్చినా బీజేపీ ప్రభుత్వం గుండు సున్నా నిధులు ఇచ్చినందుకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం ..టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం,అక్షిత ప్రతినిధి**

, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు మళ్ళీ నిరాశనే మిగిల్చిందని టీపీసీసీ సభ్యులు నాగా సీతా రాములు అన్నారు.తెలంగాణపై కేంద్రానికి ఉన్న నిర్లక్ష్యాన్ని మోదీ ప్రభుత్వం స్పష్టం చేసిందని, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు కేంద్రంలో సహాయక మంత్రులుగా ఉన్నప్పటికి రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారన్నారు. గతంలో ఉన్న 4 గురు ఎంపీలకు రెట్టింపు 8 మంది ఎంపీలు అయిప్పటికి రాష్ట్రానికి నిధులు లేకుండా అందరు కలిసి మోసం చేశారని, ఇది రాష్ట్రం పైన కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**




మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు తిరుమలాయపల్లి పాఠశాలను మంగళవారం రోజు వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి తనికి చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను గురించి మరియు పాఠశాలలో జరుగుతున్న పనులను గురించి సంబంధిత ఏఈ ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో పఠనా, నైపుణ్యాలను పరిశీలించి వ్యక్తిగత శుభ్రతను మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు

# చెరువు భూమిలో రోడ్డు వేసే వారిపై చర్యలు తీసుకోవాలి

## తహసీల్దార్ కు వినతి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలో నందిపాడు రెవిన్యూ శివారు చెరువు శిఖం సర్వే నంబర్ 294లో ఆక్రామిస్తున్నారని చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కె. నాగరత్నం మంగళవారం స్థానిక తహసీల్దార్ ఎన్. హరిబాబుకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. సంద్రాల సైదులు, బుచ్చయ్య వారి కుటుంబ సభ్యులు శిఖం భూమిలో రోడ్డు వేస్తున్నారని అడ్డుకున్న వారిపై గొడవ పడ్తున్నారని శ్రీధర్ బాబు, మాతంగి సైదమ్మ, భద్రమ్మ, చెరుపల్లి సైదులు కూడా ఆరోపించారు. వారు ఆర్డీఓకు ఫిర్యాదు చేయగానే విచారణ జరిపినట్లు తహసీల్దార్ వివరించారు. ఆర్డీఓ కు నివేదిస్తామని పేర్కొన్నారు.



# కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకం ఉసేలేదు

## తాజా మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని-శశిధర్ రెడ్డి

**వేములపల్లి, అక్షిత న్యూస్:**



పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణకు మొండిచేయిచూపి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం పూజ లేదని వేములపల్లి తాజా మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి లు వ్యాఖ్యానించారు మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు కేటాయించిన బడ్జెట్ ను చూస్తుంటే తెలంగాణ పట్ల పక్ష పాత వైఖరి అవలంబిస్తుందని అర్థమవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడ్డ జిల్లాలకు ప్రత్యేక బడ్జెట్లో నిధులు కేటాయించి తెలంగాణలో వెనుకబడిన జిల్లాలకు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల 50 వేల కోట్లు కేటాయించాల్సిఉండగా నిధులను పూర్తిగా తగ్గించి ఉపాధి హామీ పథకాన్ని నెరవేర్యం చేసే కుట్రచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు ఎందుకు మౌనం వహిస్తున్నారని, రైతా%శీ%గానికి గిట్టుబాటు ధర లేనంతవరకు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనంతవరకు మోడీ ప్రభుత్వ తో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. బడ్జెట్ ప్రవేశపడుతున్న సమయంలో ఆర్థికమంత్రి కనీసం తెలంగాణ పేరును కూడా ఉచ్చరించలేదని ఎందుకు తెలంగాణపై బిజెపికి అంత కక్షఅని ప్రశ్నించారు. తెలంగాణలో 8 మంది బిజెపి ఎంపీలు ఉంటే కనీసం 8 రూపాయలు కూడా కేటాయించలేదని, కానీ కేంద్ర ప్రభుత్వం నితీష్ కుమార్ , చంద్రబాబునాయుడు పైన ఆధారపడడంతో ఆ రాష్ట్రాలకు బడ్జెట్ లో అధికమొత్తం నిధులు కేటాయించారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు నిధులిస్తే తమ పార్టీకి ఎలాంటి అభ్యంతరం లేదని,తెలంగాణకు కూడా బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయిస్తే బాగుండేదనివారు అభిప్రాయపడ్డారు.

# రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రెన్యువల్ చేయించి రుణాలు అందించాలి - జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**





రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రెన్యువల్ చేయించి రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే బ్యాంకు, వ్యవసాయ అధికారులకు సూచించారు.మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపీజీవీబీ బ్యాంకులను ఆయన ఆకస్మిక సందర్శించి రైతు రుణ మాఫీ, రెన్యువల్ ప్రక్రియలను పరిశీలించారు. రుణమాఫీ అయిన రైతులు తిరిగి రెన్యువల్ చేయించుకున్నారా లేదా అని వివరాలు తెలుసుకున్నారు.రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రెన్యువల్ చేయించి పంటల సాగు కోసం రుణాలు మంజూరు చేయించాలని సూచించారు.వ్యవసాయ అధికారులు గ్రామసభల ఏర్పాటుతో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన రుణమాఫీ కోసం వచ్చిన రైతులతో మాట్లాడారు. వారు తీసుకున్న ఋణం, మాఫీ అయిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసి తిరిగి రుణాలు అందించడం ద్వారా రైతాంగానికి చాలా మేలు జరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు అధికారి శివరామకృష్ణ, అధికారులు ఉన్నారు.

# అడిషనల్ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా రామకృష్ణ

**ఆర్మూరు, అక్షిత ప్రతినిధి:**



ఆర్మూర్ ,పబ్లిక్ ప్రాసిక్యూటర్ గ జి .రామకృష్ణ, గా బాధ్యతలు చేపట్టారు. నిర్మల్ ప్రధాన ప్రథమ శ్రేణి న్యాయస్థానం ఫ్రీ జె ఎఫ్ సీఎం కోర్టు నుండి బదిలీపై ఆర్మూర్ కు వచ్చారు.అడిషనల్ కోర్టు ఆర్మూర్ కు కూడా అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తాం ం. బాధాతులు చేపట్టిన అనంతరం ఆర్మూర్ డివిజన్ పోలీసు అధికారులు, సీనియర్ జూనియర్ న్యాయవాదులు మంగళ వారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు.వారిలో ఏసిపి బస్వ రెడ్డి,భీంగల్ సిఐ నవీన్ డిచ్పల్లి సిఐ మల్లేష్,ఆర్మూర్ రూరల్ సర్కిల్ సిఐ ఆర్మూర్ టౌన్ సిఐ ఇన్చార్జ్ శ్రీధర్ రెడ్డి , లిల్లీపుట్ స్కూల్ కరస్పాండెంట్ రామకృష్ణ, డివిజనల్ ఎస్సైలు తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో కరాటేలో ప్రతిభ చాటిన అమన్



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

హైదరాబాదులోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీల్లో నల్లగొండ జిల్లా నాంపల్లి పట్టణానికి చెందిన ఎస్కే అమన్ అండర్ -10 విభాగంలో ప్రతిభ చాటి ప్రథమ బహుమతి గెలుపొందాడు. ఈ విద్యార్థి ప్రస్తుతం చండూర్ లోని ఒక ప్రైవేట్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. జాతీయ స్థాయిలో సత్తా చాటిన అమన్ ను కరాటే కోచ్ ఎస్.కే షంషీర్ ,తల్లిదండ్రులు కే. రాఫ్, జుబేదా పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో రానున్న రోజుల్లో మరింత రాణించి అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తానని అన్నారు.

# తాళం వేసిన ఇంటిలో రూ.4లక్షల విలువైన ఆభరణాలు, నగదు చోరీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన ఛేపూరి రవీంద్ర ఈ నెల 22న మధ్యాహ్నం సమయంలో తన కూతురుని హైదరాబాదులోని కాలేజీలో దింపడానికి వెళ్లగా భార్య చేపూరి అశ్విని, అతని కుమారుడు మణికంఠలు తమ ఇంటికి, రైస్ మిల్ కు తాళం వేసి మిర్యాలగూడలోని వారికి గల మణికంఠ ఫ్యామిలీ దాబా వద్దకు వెళ్ళి, తిరిగి రాత్రి 10.30 గంటలకు తిరిగి ఇంటికి రాగా వారి ఇంటి తాళం పగలగొట్టి ఉన్నదానిని గమనించి, వారు ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళాలు పగలగొట్టబడి ఉండి, ఇంటి లోపలి సామాన్లు చిందర వందరగా పడిఉండడాన్ని గమనించి బీరువా లోపల చూడగా బీరువా లాకర్ లోపల గల రూ.1,00, 000ల 4 తులాల బంగారు ఆభరణాలు 10 తులాల వెండి కనపడలేదని, గుర్తు తెలియని దొంగలు పిర్యాదిదారుని ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించి పిర్యాదిదారుని ఇంటిలోకి తాళం పగలగొట్టి వెళ్ళి దొంగతనం చేశారు. వాటి విలువ సుమారు రూ:1,81, 000ల వరకు ఉంటుంది. ఫిర్యాది పోలీసు స్టేషన్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోదిస్తున్నామని ఎస్ఐ కె.నరేష్ తెలిపారు.

# పట్నం మండల పరిషత్ కార్యాలయ సూపరింటెంట్ గా జంగయ్య

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

పట్నం మండల పరిషత్ కార్యాలయం సూపరింటెంట్ గా ఎల్లంకి జంగయ్య సోమవారం బాధ్యత స్వీకరించారు. ఇదివరకు ఆయన మంచాల మండలం లో విధులు నిర్వహించారు. మంచాల మండలం నుండి ఇబ్రహీంపట్నం కి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన... ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండ నాగారం (ఆమ్లెట్ ) లక్ష్మాపూర్ గ్రామవాసి... మంగళవారం రోజు వాస్విక్ ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారినీ వారి జన్మదిన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి... పుష్పగుచ్ఛం అందిస్తూ, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆత్మీయ ఆలింగనం చేసుకొని పలు రకాల అంశాలపై చర్చించడం జరిగింది. తరువాత వాస్విక్ ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవాకార్యక్రమాల గూర్చి అడిగి తెలుసుకొని అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా సేవ కార్యక్రమాలని కొనసాగించాలని తెలిపారు. ఎంపీ కి శుభాకాంక్షలు తెలిపిన వారిలో అరూరి శ్రీశైలం, ఉప్పలాంఛి హేమంత్ కుమార్, విక్రమ్ ఉన్నారు.

# ఘనంగా చామల జన్మదిన వేడుకలు

## అమ్మ ఒడిలో జరిపిన అడ్వకేట్ యుగంధర్, శ్రీకాంత్ గౌడ్

**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి...**



పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు హైదరాబాద్ దగ్గరలోని మేడిపల్లిలో గల అమ్మ ఒడి అనాధాశ్రమంలో రాష్ట్ర నాయకులు అడ్వకేట్ యుగంధర్ శ్రీకాంత్ గౌడ్ అనాథ పిల్లల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సుమారుగా 80 మంది ఉన్నా అనాథ పిల్లలతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం అనాథ పిల్లల కోసం మంచి భోజనం ఏర్పాటు చేసి అనాథ పిల్లలకు భోజనాలను వడ్డించి వారితో కలిసి భోజనం చేసినారు. పిల్లలతో మాట్లాడి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. యువ నాయకుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించినారు.

# బోగత జలపాతంలో యువకుడు మృతి

**అక్షిత న్యూస్ వాజేడు**



ములుగు జిల్లా వాజేడు మండలం బొగత జలపాతం లో స్నానానికి దిగి వరద ఉధృతికి మునిగి పోయి గల్లంతు అయిన విద్యార్థి మృతిమంగళ వారం మధ్యాహ్నం చోటుచేసుకుంది..వరంగల్ జిల్లా ఏనుమాముల మార్కెట్ సుందరయ్య నగర్ గ్రామానికి చెందిన బొనగాని జస్వంత్ (19) అనే యువకుడు తన తోటి మిత్రులైన సాయి కిరణ్, నాగేంద్ర, సుశాంత్ వంశీ గౌస్ కలిసి చీకుపల్లి బొగతను సందర్శించడానికి వచ్చారు.బొగత అందాలను తిలకిం చిన స్నేహితులు బొగతలో స్నానం చేసేందుకు దిగారు.. వరద ఉధృతి ఎక్కువగా ఉండడంతో జస్వంత్ నీటమునిగి గల్లంతయ్యాడు ఈ విషయం తెలుసుకున్న వెంకటాపురం సీఐ బందార్ కుమార్, వెంకటాపురం ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టగా%ౌ% యువకుడి మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ యువకుడు వాగ్దేవి కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. తోటి మిత్రులతో కలిసివచ్చి కానరాని లోకాలకు వెళ్లిపో వడంతో స్నేహితులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తు న్నారు...

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA


# ఆగస్ట్‌లో ముగ్గురు హీరోల సందడి

## మూడు ప్రధాన సినిమాల విడుదల

వచ్చే ఆగస్టు 15వ తేదీ వస్తోంది అంటే సినిమా ప్రియులకి మంచి శుభవార్త. ఆరోజు ముగ్గురు కథానాయకులు తమ సినిమాలతో పోటీ పడుతున్నారు. అందులో ఇద్దరు సీనియర్ నటులు కాగా, ఒకరు యువ నటుడు వున్నారు. రామ్ పోతినేని, పూరి జగన్ కాంబినేషన్ లో వస్తున్న 'డబుల్ ఇస్మార్ట్'



ఆగస్టు 15న విడుదలవుతోంది. ఈ సినిమా ఇంతకు ముందు వీరిద్దరి కాంబినేషన్ లో విజయవంతంగా వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' కి సీక్వెల్ గా వస్తోంది. కావ్య థాపర్ కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నారు. పూరి జగన్,




ఛార్మి ఈ సినిమాకి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. పూరి జగన్ ఇంతకు ముందు విజయ్ దేవరకొండతో తీసిన 'లైగర్' బాక్స్ ఆఫీస్ దగ్గర ఒక డిజాస్టర్ గా నిలిచిన సంగతి తెలిసిందే. అందుకనే ఈ సినిమాపై ఎక్కువ ఆశలు పెట్టుకున్నారు. ఇక రెండో సినిమా రవి తేజ, దర్శకుడు హరీష్ శంకర్ ల కాంబినేషన్ లో వస్తున్న 'మిష్టర్ బచ్చన్'. ఇది హిందీ సినిమా 'రైడ్' కి రీమేక్ గా వస్తోంది. రాజ్ కుమార్ గుప్త దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అజయ్ దేవగన్ కథానాయకుడు, ఇలియానా కథానాయికగా నటించింది. ఇన్కమ్ టాక్స్ రైడ్ నేపథ్యంలో వచ్చిన ఈ సినిమాని దర్శకుడు హరీష్ శంకర్ 'మిష్టర్ బచ్చన్' పేరుతో రీమేక్ చేశారు. సౌరబ్ శుక్ల నటించిన పాత్ర తెలుగులో జగపతి బాబు పోషిస్తున్నారని అంటున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయకురాలు. ఈ సినిమా ఆగస్టు 15న విడుదలవుతుందని అధికారికంగా ప్రకటించారు. రవి తేజ ముందు సినిమాలు 'ఈగల్', 'టైగర్ నాగేశ్వర రావు' సినిమాలు బాక్స్ ఆఫీస్ ముందు బోల్తా పడ్డాయి. ఇప్పుడు ఈ 'మిష్టర్ బచ్చన్' బాక్స్ ఆఫీస్ ముందు ఎలా ఉంటుందో చూడాలి. ఇప్పటికే ఈ సినిమా నుండి ఒక పాటని విడుదల చేశారు, అది మంచి ప్రజాదరణ పొందింది. ఇంకో సినిమా తమిళ నటుడు విక్రమ్ నటించిన 'తంగలాన్'. పా. రంజిత్ దీనికి దర్శకుడు, ప్రముఖ నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ ఈ సినిమాని పెద్ద బ్జడెట్ పెట్టి నిర్మిస్తోంది. కెఈ జ్ఞానవేల్ రాజా నిర్మాత. ఈ సినిమా కూడా ఆగస్టు 15న విడుదలవుతోంది.



# ఆసక్తి రేకెత్తిస్తున్న రాజమౌళి..మోడ్రన్ మాస్టర్స్

## అతనో లెజెండ్ అంటూ చిత్ర ప్రముఖుల కామెంట్స్

టాలీవుడ్ అగ్ర దర్శకుడు రాజమౌళిపై ఓటీటీ దిగ్గజం నెట్‌ప్లిక్స్ 'మోడ్రన్ మాస్టర్స్' పేరుతో డాక్యుమెంటరీ రూపొందించింది. ఇందులో ఆయన సినీ ప్రయాణాన్ని చూపించనున్నారు. ఆగస్టు 2 నుంచి నెట్‌ప్లిక్స్ వేదికగా ఇది స్ట్రీమింగ్ కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేయగా అది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అందులో టాలీవుడ్, బాలీవుడ్, హాలీవుడ్ సినీ ప్రముఖులు రాజమౌళిపై వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఎన్టీఆర్, రామ్‌చరణ్, ప్రభాస్‌లతోపాటు హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్, బాలీవుడ్ దర్శకనిర్మాత కరణ్ జోహర్‌లు కూడా వారి అభిప్రాయాన్ని తెలియజేశారు. ఇలాంటిదర్శకుడిని నేను ఇప్పటివరకు చూడలేదు. సినిమాలంటే ఆయనకు పిచ్చి ప్రేమ అని ప్రభాస్ తన అబిప్రయాం పంచుకున్నారు. ఆయన సినిమాల్లో నన్ను నేను చూసుకొని ఎంతో ఆశ్చర్యపోతానని నటుడు రామ్‌చరణ్ ప్రకటించారు. ఇప్పటివరకు ఎవరూ చూపించని కథలను ప్రపంచానికి చెప్పడం కోసమే రాజమౌళి జన్మించారని మరో నటుడు ఎన్టీఆర్ అన్నారు. ఈ ఇద్దరు కూడ ఆరాజమౌళి ట్రిపుల్ ఆర్‌లో మంచి నటనను చాటారు. రాజమౌళికి సాధ్యం కానిది ఏదీ లేదు. ఎవరితోనైనా పని చేయగలరు. ఆయనంటే నాకెంతో గౌరవం అంటూ ఆంగ్ల చిత్రాల దర్శకుడు జేమ్స్ కామెరూన్ వ్యాఖ్యానించారు. రాజమౌళితో పని చేసిన వారందరూ ఆయన్ని పని రాక్షసుడని పిలుస్తుంటారని ఆయన భార్య, ప్రముఖ క్యాస్ట్యూమ్స్ డిజైనర్ రమా రాజమౌళి అభిప్రాయపడ్డారు. దర్శకుడు రాజమౌళి ఓ లెజెండ్ అని హిందీ దర్శక సమర్పకుడు కరణ్ జోహార్ అన్నారు.






# సోషల్ మీడియా విమర్శలు...పట్టించుకోవాల్సిన పనిలేదన్న జాన్వీ

ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన జాన్వీకపూర్ కోలుకుని ఇంటికి చేరుకుని.. రెండ్రోజుల్లోనే మళ్లీ యాక్టివ్ అయ్యాక వరుస ప్రమోషన్లో పాల్గొంటున్నారు. తన తదుపరి చిత్రం 'ఉలఝ్' చిత్రం విడుదల నేపథ్యంలో ఆమె వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఆదివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో సోషల్‌మీడియా ట్రోల్స్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఆన్‌లైన్ వేదికగా స్టార్‌కిడ్స్ ఎదుర్కొంటున్న విమర్శలపై ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సోషల్ మీడియాలో వచ్చే విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. అసలు వాటిని పట్టించుకోవడం కూడా వృథా. ఎందుకంటే, సోషల్‌మీడియా కల్చర్ అది. నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. కాబట్టి ఆ కామెంట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఒక విషయంలో ఈరోజు పొగిడినవాళ్లే అదే విషయంపై రేపు తిడతారు. ముక్కూ, మొఖం తెలియని వాళ్లు ఏదో అన్నారని ఇంట్లో కూర్చొని ఏడవడం దేనికి?. మనకు మనమే ప్రాధాన్యం ఇచ్చుకోవాలి' అని అన్నారు. అనంతరం అనంత్ అంబానీ సతీమణి రాధిక మర్చంట్ కోసం పార్టీ ఇవ్వడంపైజాన్వీ మాట్లాడారు. 'రాధిక నాకు మంచి ఫ్రెండ్. తను మాతో చాలా సరదాగా ఉంటుంది. మమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటుంది. అందుకే, వివాహానికి ముందు ఆమె కోసం ప్రత్యేకంగా ఒక పార్టీ ఏర్పాటుచేయాలని ఫ్రెండ్స్ అందరం అనుకున్నాం. అందులో భాగంగా గ్రాండ్ పార్టీ ఇచ్చాం. తను చాలా సంతోషించింది' అని చెప్పారు. 'ఉలఝ్' విషయానికి వస్తే.. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా తెరకెక్కించారు. జంగ్లీ పిక్చర్స్ సంస్థ నిర్మించింది. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రలు పోషించారు.

# అమీర్‌తో విడిపోయాకా బాగానే ఉన్నా...దర్శకురాలు కిరణ్ రావు వెల్లడి

ఆమిర్‌ఖాన్‌తో వైవాహిక జీవితానికి స్వస్తి పలకడంపై ఆయన మాజీ సతీమణి, దర్శకురాలు కిరణ్‌రావు స్పందించారు. విడాకుల తర్వాత తాను కుంగిపోలేదని, సంతోషంగా ఉన్నానని చెప్పారు. ఇరు కుటుంబాలు తనకు అండగా ఉన్నాయని చెప్పారు. సంబంధాలు ఎప్పటికప్పుడు పునర్నిర్వచించబడాలని నేను భావిస్తున్నా. ఎందుకంటే, మనం పెరిగేకొద్దీ మనుషులుగా మారతాం. సుమారు 16 ఏళ్ల వైవాహిక బంధానికి స్వస్తి పలకాలని నిర్ణయించుకున్నప్పుడు ఎమోషనల్, మానసికంగా దానిని తట్టుకోవడానికి కాస్త సమయం పట్టింది. విడాకుల తర్వాత సంతోషంగా ఉంటాననుకున్నా. అదే జరిగింది. ఆమిర్ నా జీవితంలోకి రావడానికి ముందు చాలా ఏళ్లు సింగిల్‌గానే ఉన్నా. నా స్వతంత్రతను ఎంజాయ్ చేశా. కాకపోతే అప్పట్లో కొన్నిసార్లు ఒంటరిగా ఫీలయ్యా. కానీ, ఇప్పుడు అలా కాదు. నా కొడుకు ఆజాద్ ఉండటంతో ఒంటరితనం నా దరి చేరదు. ఇరు కుటుంబాల నుంచి నాకు సపోర్ట్ ఉంది. ఆమిర్‌తో ఇప్పటికీ నాకు మంచి అనుబంధం ఉంది' అని చెప్పారు.ఆమిర్‌ఖాన్ నటించిన 'లగాన్'కు కిరణ్‌రావు అసిస్టెంట్ డైరెక్టర్‌గా వర్క్ చేశారు. 2005లో ఆమిర్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ఒక బాబు ఉన్నాడు.



# అనాసాగరం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా చట్టు వీరభద్రం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామ పంచాయతీ కార్యదర్శి గా చట్టు వీరభద్రం నిన్న బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల భాగంగా గతంలో పనిచేసిన పెంటి సత్యనారాయణ తిరుమలాయపాలెం మండలంకు బదిలీ కాగా నూతనంగా వచ్చిన వీరభద్రం విధుల్లో జాయిన్ అయ్యారు. డ్రై డే సందర్భంగా గ్రామంలో పలు వీధులలో పర్యటించి వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# తిరుమలాయపాలెం కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**





ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని నిన్న అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్ విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ అందిం చారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా శుభ్రంగా ఉంటుందా కోడి గుడ్డు పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలి ంచారు. అనంతరం విద్యాలయం లోని టాయిలెట్స్ హాస్టల్ ప్రాంగణం వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందించాలని హాస్టల్ లోపల పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

# బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం

## జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్ విమర్శించారు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధుల కేటాయింపు సరిగా లేదని అన్నారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి మాత్రం బడ్జెట్లో మోడీ ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. మోడీకి ఆదాని, అంబానీ మీద ఉన్న ప్రేమ రాష్ట్రం పైన లేదని మండిపడ్డారు. నిరుద్యోగులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందన్నారు.

# ఉద్యమ కారులకు చేయూత

## మ్యానిఫెస్ట్ హామీలు అమలు చేయాలి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ పడిదల ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, 225 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని వారికి ఉపాధి కోసం ప్రత్యేకమైనటువంటి లోను 25 లక్షల వరకు ప్రభుత్వం కల్పించాలని వచ్చే నెలలో జరగబోయే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘన సన్మాన సభకు ఉద్యమకారులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దయాకర్, అంజయ్య, గ్యార నారాయణ, కంకణాల శీను, బొడ్డు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రం లోనే జిల్లాను మహిళా శక్తి కి ఆదర్శవంతంగా నిలపాలి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి,**

మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి పథకంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది, సెర్ప్ డిపిఎమ్ లు, పరిశ్రమల శాఖ అధికారులు మరియు బ్యాంక్ అధికారులు లకు మహిళా శక్తి పథకం పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మన జిల్లాను రాష్ట్రంలోనే మహిళా శక్తి కి ఆదర్శవంతంగా నిలపాలి అని తెలిపారు. మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని ఆర్థికంగా బలోపేతం చెయ్యాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాల్లో విజయవంతంగా అమలుపరచాలని తెలిపారు. మన జిల్లాలో అటవీ సంపద పుష్కలంగా ఉన్నదని దానిని సరైన విధంగా ఉపయోగించుకొని మహిళలు అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. మహిళా సంఘాలు వారు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ పైన అవగాహన మరియు ధైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారని తెలిపారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసే చిన్న పరిశ్రమలు వాటి ద్వారా తయారయ్యే వస్తువుల మార్కెట్ మరియు ప్రజల అవసరమైన వస్తువులు చేయడం ద్వారా విజయం సాధించవచ్చని సూచించారు.



సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొందించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు చిన్న పరిశ్రమలైన కూరగాయల పెంపకం మరియు అమ్మకం, బెకరీ, బ్యూటీపార్లర్, కర్రీ పాయింట్, కొబ్బరినూనె తయారీ కేంద్రాలు , హోటల్స్ మరియు కంప్యూటర్ కోచింగ్ సెంటర్లు తదితర చిన్న పరిశ్రమలు స్థాపించడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా కూరగాయల పెంపకం మరియు వాటిని అమ్మకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. అలానే మన జిల్లాలో దొరికే ఇప్ప పువ్వు ఎన్నో పోషక విలువలకు తో కూడుకున్నదని బ్రెడ్ మరియు బిస్కెట్స్ తయారు చేయడం ద్వారా అందరికీ పోషక ఆహారం అందించడం మరియు మహిళలు అభివృద్ధి కూడా చెందవచ్చు అని తెలిపారు. మనం నిత్యం ఉపయోగించుకునే వస్తువులు తయారీ లేదా అమ్మకం ద్వారా అభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు. మన జిల్లా బోడ కాకరకాయ సాగుకు అనుకూలంగా ఉంటుందని ప్రస్తుతం మార్కెట్లో బోడ కాకరకాయ పావు కేజీ ?100 ఉందని దానిని సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందటంతో పాటు మనం ఇతర ప్రదేశాలకు ఎగుమతి కూడా చేసే అవకాశం ఉందని దానిని మనం సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. రాగి, జొన్న , కొర్రలు, సామలు తదితర పోషక విలువలు ఉన్న ఆహారానికి మంచి డిమాండ్ ఉన్నదని వీటి ద్వారా నాణ్యమైన ఆహారాన్ని తయారు చేసి విక్రయించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చును తెలిపారు. సంఘాలు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ లో ఎంత ఆదాయం వస్తుంది అనే అంచనా వేసుకోవాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ఏదైనా చిన్న పరిశ్రమల స్థాపనకు కావలసిన శిక్షణ కూడా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాలకు అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి,మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎంలు, మెప్మా సిబ్బంది, మరియు సెర్ప్ డి పి ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ వార్షికోత్సవం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ఇలాంటి వార్షికోత్సవములు మరెన్నో జరుపుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరి దయాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ 10 వ వార్షికోత్సవం వేడుకను (టిజేఏ) జిల్లా అధ్యక్షులు గంగారపు నాగస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దయాకర్ రెడ్డి కేక్ కట్ చేసి టిజేఏ జిల్లా నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ ను ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిజేఏ జిల్లా నాయకులు మతి రామకృష్ణ పాలేపు రాము కొదుమూరు జనార్ధన్ మసన రమేష్ దోమల కిరణ్ లెనిన్ బాబు ధరావత్ మధు కొల్లా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట మండల కేంద్రంలో జన హృదయ నేత...

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు....

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో జనహృదయనేత బోనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు బచ్చన్నపేట మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి... ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోడూరు మహాత్మ చారి, మహిళలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కావ్య శ్రీ, మహిళా మండల అధ్యక్షురాలు




భాగ్యలక్ష్మి, మహిళా మాజీ మండల అధ్యక్షురాలు వేణు వందన, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు. మాజీ సర్పంచులు. ఎంపీటీసీలు. పాల్గొనగా నాయకులు నల్లగొని పుష్ప బాలకిషన్, అల్వాల ఎల్లయ్య, నిడికొండ శ్రీనివాస్, మాస పేట రవీందర్ రెడ్డి, జంగిటివిద్యనాథ్, గిద్దల రమేష్, దిడ్డిగ రమేష్, గుర్రపు బాలరాజు, దేవరకొండ రమేష్, జంగిడి సిద్దులు, పోచంపల్లి శ్రీనివాస్, జిల్లా సందీప్, జంగిటి నరేష్, గంధ మల్ల కృష్ణయ్య, అల్వాల రమేష్, పోచంపల్లి నాగరాజు, మల్యాల అఖిల్ మాల, కత్తి భాస్కర్, ఎద్దు హరీష్, గంగరబోయిన మహేందర్, ఆముదాల మల్లారెడ్డి, జ్యోతి భాస్కర్, ఈదులకంటి వెంకట్ రెడ్డి, జంగిలి స్వామి, దేవరకొండ రమేష్, మచ్చ సందీప్, గంధ మల్ల జంపాయ్య, ఎండి ఇసుప్, ఎండి ఇస్మాయిల్, దాచేపల్లి రాజయ్య, రామకృష్ణ, బొమ్మెన రాజయ్య , తదితర కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేయాలి...ఎంపిడిఓ శర్మ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేయాలని ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ కోరారు. మిర్యాలగూడ మండల పరిషత్ మీటింగ్ హాలులో మంగళవారం వైద్యాధికారి, ఎఎన్ఎం, ఎంహెచ్ఎల్పిల మండల పరిషత్ అభివృద్ధి అధికారి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రాలు సక్రమంగా నడిచే విధంగా చేయాలన్నారు. బిపి, దయాబెటిస్, టీబి పరీక్షలు నిర్వహించి రోగనిర్ధారణ జరిగిన తదుపరి మందులు అందజేయాలన్నారు. టీకాలు సకాలంలో వేయాలన్నారు. గురువారం నిర్వహించే గ్రామస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఐదుగురు గర్భిణీలను పాలిచ్చే తల్లులకు, పది మంది టీబీ, దయాబెటిక్, ఫైలేరియా మొదలగు వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులు సక్రమంగా ఇస్తున్నారా లేదా చెక్ చేయాలని తెలిపారు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంల ద్వారా గ్రామాలలో ప్రాథమిక వైద్యం రోగులకు మెరుగైన సేవలు అందించాలని తెలియజేశారు. మెడికల్ క్యాంపులు నిర్వహించి వ్యాధులను గుర్తించి మందులు అందజేయాలని కోరారు. సమావేశంలో ఆలగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ మోయిద్, సిహెచ్ఓ ప్రభాకర్ పాల్గొన్నారు.






# మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి,**

రామవరం లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆకస్మిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓపి బ్లాక్, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, చిన్నపిల్లల ఓపీ, ఆరోగ్య మిత్ర, మందులు ఇచ్చే గది, పోస్ట్ నెటల్ వార్డు, రిసెప్షన్‌లను తని ఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న రికార్డులను పరిశీలించిన కలె క్టర్ ప్రతి రోగి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సకాలం లో విధులకు హాజరు కావాలని అధికారులకు సూచించారు. మాతా, శిశు ఆసుపత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు అవుతు న్నాయో అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రు లలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మరిన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో కావలసిన సదుపాయాలు మరియు చేపట్టాల్సిన పనుల కు సంబంధించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, డాక్టర్ సరళ, డాక్టర్ వీరబాబు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఎందుకు

**– బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్**

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:–**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ ప్రాంతం పై వివక్ష చూపించడం పట్ల మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నాడు ఆయన పత్రికలకు విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై వివక్ష చూపించడం ఆవేదన కలిగిస్తుందని అన్నారు. మూసి రివర్ డెవలప్మెంట్ కొరకు నిధులు అడిగితే అవి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్లో ఎక్కడ కూడా తెలంగాణ పదం ఉపయోగించకుండా వివక్షతకు దారి చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టుకి లక్షల కోట్ల రూపాయలు నిధులు విడుదల చేస్తే మా రంగారెడ్డి పాలమూరు ప్రాజెక్టు ఏం పాపం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై ఇంత వివక్ష చూపటం ఆందోళన కలిగించే విషయమని మా ప్రభుత్వం ఎంతసేపు కేంద్రంతో సన్నిహితంగా ఉండాలని చూస్తున్నా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తో మేము స్నేహంగా ఉండాలని చూస్తున్న ఆయన మా తెలంగాణ రాష్ట్రాన్ని దూరం పెట్టడం మా రాష్ట్రాన్ని అవమానపరిచినట్లుగా భావిస్తున్నామని మా నిరసన వ్యక్తం చేస్తామని ఆయన అన్నారు. మా ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రంతో సఖ్యతగా ఉండాలని చూసినా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై వివక్ష చూపించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం, 24 జులై 2024
పేజీలు : 8

నిర్దేశించిన మెనూ ప్రకారం చిన్నారులకు ఆహారం అందించాలి...



వార్త 8లో

# మిర్యాలగూడ ప్రగతికి కృషి

## పేదలకు మెరుగైన వైద్యం ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ ఐఎంఎ నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గ డాక్టర్స్ సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలంలో విష జ్వరాలు అధికంగా పెరిగే అవకాశం ఉన్నందున మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యంపై డాక్టర్స్ బాధ్యత అధికంగా ఉందన్నారు. అనారోగ్యంతో వచ్చిన రోగుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సామాజిక బాధ్యతతో వారికి సమహకరించాలని ప్రతిఒక్క డాక్టర్లను కోరారు. అలాగే టెస్టులు అవసరమైన వరకు తప్ప అధికంగా రాసి ప్రజలకు ఆర్థిక భారాన్ని పెంచకూడదన్నారు. ఆరోగ్యకర, స్వచ్ఛ, హరిత మిర్యాలగూడగా తీర్చి దిద్దాలంటే సహాయ సహకారాలు చాలా అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలను అందించడంతో పాటు విష జ్వరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ పర్యావరణ పరిరక్షణలో భాగంగా కాలుష్య నియంత్రణ లక్ష్యంతో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో డాక్టర్స్ అందరూ భాగస్వామ్యులయ్యి తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. అలాగే ఆగస్టు 15 న మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించబోయే 78వ ...మిగతా 2లో



## అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

వార్త 8లో



## స్వర్ణగిరిశునికి సువర్ణ కొమ్ము తీర్థం

వార్త 8లో



## బాలింతలకు మెరుగైన సేవలందించాలి

### పిచ్చి మొక్కలు తొలగించాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రం, పాఠశాల, పారిశుధ్య పనులను ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ మంగళవారం పరిశీలించారు. మురుగు కాలువల్లో మురుగు తొలగించి, పిచ్చి మొక్కలు పీకి వేశారు. ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ పరిశీలించారు. ఆశవర్కర్లు...మిగతా 2లో

# విద్యార్థుల భవితను దిద్దిన పంతుల్లు

## సింగారం పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

వార్త 2లో





## హైదర్ నగర్ 123 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మారుతి కుమార్

వార్త 8లో

# విద్యార్థుల భవితను దిద్దిన పంతుల్లు



## సింగారం పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**మునుగోడు, అక్షిత ప్రతినిధి :**

మునుగోడు మండలం సింగారం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిది సంవత్సరాలకు పైగా పనిచేసి వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయురాలు ధనభార్గవి, ఉపాద్యాయులు కృపమ్మ, రవీందర్ రెడ్డి, నాగేశ్వరరావు, విజయభాస్కర్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి, ఉపాధ్యాయుడు నరేందర్ ల ఆధ్వర్యంలో గ్రామస్థులు, విద్యార్థులు మెమోంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ముందుగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ..ఉపాద్యాయుల సేవలను గుర్తుచేశారు. ఈ విద్యా సంవత్సరం నుండే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని ఉపాధ్యాయులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పెద్ద మొత్తంలో నిధులను ఖర్చు చేస్తుందన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన అలరించింది. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులందరికీ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోక శ్రీలత, గుంటుక సతమ్మ, గ్రామస్థులు కుంభం చెన్నారెడ్డి, పోగుల ప్రకాష్, జిల్ల వెంకన్న, ఉప్పునూతల చిన వెంకన్న, ఇండ్ల నాగరాజు, పిట్టల రఘు, గజ్జెల నరేందర్, జంగం చంద్రశేఖర్, రావుల నర్సింహ, సరికొండ సైదులు, ఉప్పునూతల లింగస్వామి, ఉప్పునూతల నగేష్, దస్తగిరి, యంపల్ల వెంకన్న, అంగన్వాడీ టీచర్ యశోద, మహిబు, ఆశ వర్కర్ సుగుణ, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

## -పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

పీఆర్టీయూ ఖమ్మం పట్టణ శాఖ ఆధ్వర్యం లో మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ను సందర్శించి ఉపాధ్యాయుల నుండి పీఆర్టీయూ 2024 సంవత్సర సంఘ సభ్యత నమోదు మరియు జనరల్ ఫండ్ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టినట్లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు వైవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల ప్రమోషన్స్ మరియు బదిలీలు చేపట్టడం గొప్ప హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.ఇంకా ప్రభుత్వ పాఠశాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని అప్పటివరకు విద్యా వాలంటరీలను నియమించాలని స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ఉపాధ్యాయుల పైన కూడా ఉందని విద్యార్థుల సంఖ్యను పెంచుకునేలా ఆవాస ప్రాంతంలోని పెద్దల సహకారం తీసుకొని దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. బదిలీ అయిన ఎస్జీటీ ఉపాధ్యాయులని తక్షణమే రిలీవ్ చేయాలని పెండింగ్ నాలుగు డిఏలను విడుదల చేసి పిఆర్సి పైన దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.సభ్యత నమోదు కార్యక్రమంలో ఎండి ఉస్మాన్ అలీ కట్ట శేఖర్ పూనాటి వెంకటేశ్వర్లు సోలా శ్రీనివాసరావు శాంతా రెడ్డి సయ్యద్ షఫీ డివి రామన్ పుసులూరి శ్రీనివాసరావు ఏసుపాదం సత్యనారాయణ నరసింహ చారి రాంబాబు సైదా రాణి మాధవి లత గౌతమి రుక్మిణి ఉమా కుమారి ఉమాదేవి జ్యోతి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ ప్రగతికి కృషి



(మొదటి పేజీ తరువాయి)

స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్స్ అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. మిర్యాలగూడ అభివృదికి ఎల్లపుడూ మీకు అందుబాటులో ఉంటూ సహకరిస్తాను.డాక్టర్స్ సహకారమందిస్తే మనందరం కలసి అభివృద్ధి చేసుకుందామన్నారు. అనంతరం మిర్యాలగూడ డాక్టర్స్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధికి డాక్టర్స్ సహాయ సహకారాలు ఎల్లపుడూ అందిస్తామన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో తాము తమ వంతుగా మొక్కలు నాటుతామని అలాగే గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి, డిఎంఓ డాక్టర్ గీతావాణి, డాక్టర్ జె.రాజు, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ మువ్వా రామారావు, ఐఎంఎ మిర్యాలగూడ అధ్యక్షులు డాక్టర్ జీవనజ్యోతి పాల్గొన్నారు.

# బాలింతలకు మెరుగైన సేవలందించాలి

(మొదటి పేజీ తరువాయి)




గర్భిణీలకు బాలింతలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు చేయించాలని సూచించారు. మండల ప్రాథమిక ఉన్నత పాఠశాల సందర్శించి ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను బోధించాలని సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పని చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం వండుట పరిశీలించి నాణ్యతతో వేడిగా తయారుచేసి విద్యార్థులకు అందించాలని కోరారు. అంగన్వాడి పాఠశాల సందర్శించి చిన్నపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం, గుడ్లు, బాలామృతం, పాలు సక్రమంగా పంపిణీ చేయాలని కోరారు.



# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ బడులను దిద్దాలి



## కలెక్టర్ నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని, ఇందుకు గ్రామస్తుల సహకారం తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో వనమహోత్సవం కింద మొక్కలు నాటిన అనంతరం పాఠశాలలో చేపట్టిన పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. బ్రాహ్మణ వెల్లెముల పాఠశాలలో అన్ని సౌకర్యాలు బాగున్నాయని, కార్పొరేట్ పాఠశాల మాదిరిగా సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. డైనింగ్ హాల్, కిచెన్, వాటర్ ట్యాప్స్ పాఠశాలలో చేపట్టిన ఆటస్థలం, బాత్రూం అన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల వంటగదిని మోడరన్ కిచెన్ లాగా తీర్చిదిద్దాలని, ప్లాట్ ఫారం, ఇతర సౌకర్యాలు



కల్పించాలని, కట్టెలతో కాకుండా సిలిండర్ పై వంట చేసేందుకు తక్షణమే రెండు సిలిండర్లు, రెండు స్టవ్ లను పాఠశాలకు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆరవ తరగతి, పదవ తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల జీవితాలలో మార్పు తీసుకువచ్చేందుకు చదువు ఒక్కటే ఆయుధమని, అందువల్ల చదువుకునే వయసులో సమయం వృధా చేయకుండా కష్టపడి చదవాలని ఆయన విద్యార్థులకు బోధించారు. ఎట్టి పరిస్థితుల్లో చదువును నిర్లక్ష్యం చేయవద్దని," మన జీవితం మన చేతిలోనే ఉందని" అందువల్ల కష్టపడి చదవాలని సూచించారు. ఈ సంవత్సరం పదో తరగతిలో పదికి పది జిపిఎ సాధించేలా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. బ్రాహ్మణ వెల్లెముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిద్దేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని, పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులతో పాటు, ఇతర సౌకర్యాలన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామస్థులతో కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మణ వెల్లేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా తీర్చిద్దేందుకు ముందుకు రావాలని,ఆగస్టు 15 నాటికి గ్రామంలో ప్రయివేటు పాఠశాలలకు పిల్లలను పంపకుండా చూడాలని, ప్రయివేటు పాఠశాల బస్సులు గ్రామానికి రాకుండా పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలకు పంపించేలా గ్రామ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకొని చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరగా,ఇందుకు గ్రామస్థులు ఒప్పుకోవడమే కాకుండా వచ్చే ఆదివారమే గ్రామ అభివృద్ధి కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. అంతేకాక బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. బృహత్ పల్లే ప్రకృతి వనం చిట్టడవిలా పెరగడంతో ఆయన అభినందించారు. మనస్ఫూర్తిగా పని చేసిన చోట పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు బాగున్నాయని, బ్రాహ్మణ వెల్లేముల మాదిరిగానే ఇతర చోట్ల కూడా పెద్ద ఎత్తున పల్లె ప్రకృతి వనాలు,బృహత్ పల్లె ప్రకృతి వనాలను పెంచాలని డిఆర్ డిఓ నాగిరెడ్డిని ఆదేశించారు . జిల్లా కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి, డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, డిప్యూటీ ఇంజనీర్ మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# పేద , మధ్య తరగతి ప్రజలను ముంచే బడ్జెట్

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**




ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం రోజు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ విలేకరుల సమావేశం ఏర్పాటు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈరోజు పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేద మల్ తరగతి ప్రజలను ముంచే బడ్జెట్గా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు బిజెపి ప్రభుత్వం ఏర్పాటు లో ఇచ్చిన మద్దతుని అవహేళన చేస్తూ , బడ్జెట్లో కనీస కేటాయింపులు చేయకపోగ, మధ్యతరగతి ప్రజలు, పేదలు ఏదైనా అవసరానికి ఇండ్లు అమ్మకాలు చేస్తే ప్రభుత్వానికి 12.5 పర్సన్ టాక్స్ కట్టలనడం ఎంతవరకు సమంజసమో బిజెపి ప్రభుత్వం ఆలోచన చేయాలని, అంతే కాకుండా రైల్వే , హౌసింగ్ , రోడ్లు , అలాగే విభజన హామీలను ప్రస్తావించకుండా తెలంగాణ ప్రజలను అవమానించారని ఇది పూర్తిగా పేద మధ్యతరగతి ప్రజలను ముంచే బడ్జెట్ గా ఉంది అని అన్నారు. తెలంగాణ నుండి బిజెపి పార్టీ ఎంపీలు 8 మంది ఉన్న ఏం ప్రయోజనం అని, ఒక కేంద్ర క్యాబినెట్ మినిస్టర్, ఒక సహాయ మంత్రి ఉండి కూడా తెలంగాణకు నిధులు కేటాయించడంలో విఫలమయ్యారని, ఒక్కసారి ఆ 8 మంది ఎంపీలు ఆత్మ విమర్శన చేసుకోవాలని, తెలంగాణ ప్రజలు మిమ్మల్ని క్షమించరని ఆయన అన్నారు.

# ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు

**చేర్యాల(కొమురవెల్లి) జులై 23 అక్షిత ప్రతినిధి:**

భువనగిరి ఎంపీ-చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా, మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి పేరు మీద శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రేత్యేక పూజలు నిర్వహించి,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ నాయకులు ఎంపీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి,కాగిత శ్రీనాథ్ రెడ్డి,లింగంపల్లి కనకరాజ్, సార్ల లింగం, మల్లం బాలయ్య, జంగిటి రవి, జనగాం శ్రీకాంత్, కర్రోల్ల రాజు, గుడిగ బిక్షపతి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యుత్తు శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కడ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షా

**కొడంగల్, అక్షిత ప్రతినిధి:**



వికారాబాద్ జిల్లాలో వ్యవసాయ రంగంలో విద్యుత్తు సరఫరా పురోగతిపై విద్యుత్తు శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కొడంగల్ లోని కడ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యుత్తు సరఫరాకు దరఖాస్తు చేసుకున్న రైతులకు నిర్ణీత గడువు లోపు విద్యుత్తును అందించాలన్నారు. రైతులు ఎంతో ఖర్చు పెట్టుకొని బోర్లు వేసుకున్నప్పటికీ సుదీర్ఘకాలంగా విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యుత్తు సబ్సిడీ వచ్చిన రైతులకు సమాచారాన్ని ఇచ్చి పనులు వేగవంతం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. రైతులు విద్యుత్ సరఫరా కొరకు దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా ఆగస్టు 20 లోపు పనులు పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న విద్యుత్ కనెక్షన్లపై కలెక్టర్ ఇంజనీయర్లను అడిగి తెలుసుకున్నారు. గృహజ్యోతి పథకం ద్వారా లబ్ధిదారులకు జీరో బిల్లు వస్తుందా.. లేదా అనేది తెలుసుకొని అర్హులందరికి పథకం వర్తించేలా చొరవ చూపాలని ఏఇ లకు సూచించారు. మున్సిపల్, మండలాల్లో నిర్వహించే ప్రజావాణికి తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో వికారాబాద్ ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ సంజీవరెడ్డి, డిఈ సంజీవి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు. కడ కింద చేపట్టే పనులపై పవర్ ప్రజెంటేషన్ అంతకుముందు కడ కార్యాలయంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి కలెక్టర్ కొడంగల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ కింద చేపట్టే పనులను పవర్ ప్రజెంటేషన్ ద్వారా వీక్షించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత జడ్పిటిసి సైదులు

**మాడుగులపల్లి అక్షిత ప్రతినిధి :**




మండల కేంద్రము లో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో మాడుగుల పల్లి గ్రామానికి చెందిన బాధితులకు 70,500/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మాడుగుల పల్లి తాజా మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాక అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, అర్రూ రి నరేష్ , కోదూరు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.. .జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కల్లుగీత కార్మికులకు ఎన్నికల ప్రణాళికలోఇచ్చిన హామీలు అమలు చేయాలని, గీత కార్మికులకు 50 ఏళ్లు నిండిన ప్రతి కల్లుగీత కార్మికుడికి ఎలాంటి షరతులు లేకుండా చేయూత పథకం ద్వారా ఐదు వేల రూపాయలు ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు డిమాండ్ చేశారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మిర్యాలగూడ మండల కమిటీ సమావేశం సంఘం మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మయ్య అధ్యక్షతన మిర్యాలగూడలోని యూటీఎఫ్ భవనంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడో శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయాలని వాటితో పాటు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగి వందలాదిమంది కాళ్లు చేతులు విరగడం, నడుము పడిపోవడం, చనిపోవడం జరుగుతుందన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులతో భూములకు ధరలు పెరగడంతో తాటి, ఈత చెట్లను నరికి వేస్తున్నారని, రోజు రోజుకు వనాలు తరిగిపోతున్నాయన్నారు. లిక్కర్ బెల్టు షాపుల వలన కల్లు అమ్మకాలు పడిపోతున్నాయన్నారు. 1991 వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం కల్లుగీత పారిశ్రామిక ఆర్థిక సంస్థ ఏర్పాటు అయిందన్నారు. గీత కార్మికులకు రుణాలు ఇవ్వడం నీరా తాటి ఉత్పత్తుల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం దీని ద్వారా గీతా కార్మికులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం లక్ష్యంమన్నారు. సరైన బడ్జెట్ లేనందున ఆ లక్ష్యం నెరవేరడం లేదని, మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిలో ఆధునీకరణ చేయాలన్నారు. వృత్తిలో ఉపాధి కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, వృత్తిలో ప్రమాద నివారణకు సేఫ్టీ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదానికి గురై చనిపోయిన కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు పది లక్షల ఎక్స్రేషియా నెల రోజులు లోపు ఇవ్వాలన్నారు. మెడికల్ బోర్డు నిబంధన ఎత్తివేయాలని, బెల్టు షాపులను పూర్తిగా నిషేధించాలన్నారు. కల్లులోని పోషకాలను ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు సమావేశంలో సంఘం మండల కార్యదర్శి జాజుల అంజయ్య, మండల నాయకులు లింగయ్య, బోడ వెంకన్న, పురుషోత్తం, నరహరి, లక్ష్మయ్య, మధార్, లక్ష్మయ్య, పాల్గొన్నారు.




# ఝప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అక్షరమాల చార్ట్స్ లు అందజేసిన :-మేడి హరికృష్ణ




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

స్వాతంత్ర్య సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్ మరియు బాల గంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఆసరా స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్యర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల అక్షరమాల చార్ట్స్ లను అందజేయడం జరిగింది. ఈసందర్బంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ మరియు బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర్యం కోసం భారతదేశం యొక్క స్వాతంత్ర్య సమయోధులలో ప్రముఖ వ్యక్తులు,ఆజాద్ చిన్న వయస్సులోనే ఉద్యమం వైపు ఆకర్షితుడయ్యాడు,గాంధీ యొక్క సహాయనిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నాడు మరియు బ్రిటిష్ అధికారుల చేతుల్లో తన మొదటి ప్రతిఘటనను కూడా అందుకున్నాడు. కాబట్టి ప్రతిఒక్క విద్యార్థులకు చిన్నతనం నుండే మహనీయుల జీవిత చరిత్రను తెలియజేయాలి అని అన్నారు. ఈయొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోఉపాధ్యాయురాలు జానికి,మరియు ఉపాధ్యాయులు సరస్వతి ,భారతి విమల పవన్,తదితరులు పాల్గొన్నారు.

# మల్రెడ్డి రామిరెడ్డి నీ మర్యాదగా పూర్వం కలిసిన కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

## మంచాల మండల రోడ్ల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని వినతి

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మల్ రెడ్డి రాంరెడ్డిని మంగళవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ,పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మంచాల మండలంలోని రోడ్ల అభివృద్ధికి అధికంగా నిధులు కేటాయించాడానికి కృషి చేయాలని కోరడం జరిగిందని, దానికి వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి శ్రీనివాస్, బైరిక రమాకాంత్ రెడ్డి, చీమల జంగయ్య యాదవ్, మారగోని మాసయ్య గౌడ్, అంతటి రాజు గౌడ్, మార సురేష్, పాండాల శ్రీనివాస్, పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీలకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి

## – ఎప్.టి.ఎల్ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్న నిర్మాణాన్ని వెంటనే ఆపాలి

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

గత మార్చి నుండి గ్రామ పంచాయతీల్లో ప్రజల సమస్యల పరిష్కారానికి, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వము నుండి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడంతో గ్రామాలలో చాలా సమస్యలు పేరుకపోయాయని, అభివృద్ధి కుంటుపడిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలని, గ్రామ చెరువు పరిదిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణం చేస్తున్న మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం సిపిఎం అనాజిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించి పంచాయతీ కార్యదర్శి స్వాతి గారికి వివిధ సమస్యలను పరిష్కరించాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ప్రత్యేక అధికారుల పాలన, నిధుల లేమితో గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోడ్లు, డ్రైనేజీ, గడ్డి, గాధం, దోమలు, కోతులు, కుక్కల బెడదలతో ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటూ రోగాల పాలవుతున్నారని అన్నారు. వీధిలైట్లు కాలిపోయిన, దోమల మందు పిచికారి చేయాలన్న, మంచినీళ్ల మోటర్ కాలిన, పైపులైను పగిలిన డబ్బులు లేక పంచాయతీ



కార్యదర్శులు అప్పులు చేసి పెట్టవలసి వస్తుందని పెట్టలేని పరిస్థితి ఉన్న కాడ అభివృద్ధి కుంటిపడిందని ఆవేదన వెలిబుచ్చారు. అనాజిపురం గ్రామంలోపాటి మీద ఇళ్ళ మధ్యలో ఉన్న కాలువ మురికి దుర్గంధం కొడుతూ తరచూ ప్రజలు చిన్నపిల్లలు ప్రమాదాలకు గురవుతున్నారని తక్షణం అవసరం లేని కాలువను పూడ్చాలని అన్నారు. ఇంకా గ్రామంలో అక్కడక్కడ పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనెజ్ ని పూర్తి చేయాలని, అనేకమంది నిరుపేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు లేక ఒక్కొక్క ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కాపురాలు చేస్తున్నారని ప్రభుత్వము ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, అర్హత కలిగిన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంకా అర్హత ఉండి పెన్షన్స్ రాని వారందరికీ అన్ని రకాల పెన్షన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వము తక్షణము గ్రామ సభ పెట్టి తగిన నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమం సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదూనూరి మల్లేష్, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపూరం వెంకటేష్ , సిపిఎం నాయకులు ప్రజలు యండి. జహంగీర్, కడారీ క్రిష్ణ , ముచ్చపతి బాలయ్య , పిట్టల వెంకటేష్ , బొల్లెపల్లి పరమేష్ , మొగిలిపాక సుధాకర్, బొల్లెపల్లి క్రాంతి, సత్యనారాయణ, మావురం నర్సింహ, గౌరమ్మ , సతమ్మ, గోగు ఐలయ్య, యండి. షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్గా తల్లోజు ప్రవీణ్ చారి నియామకం

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండలంలోని దామెర గ్రామానికి చెందిన తల్లోజు ప్రవీణ్ చారి ని బిజెపి సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ మాధగోని నాగార్జున నియమించి నియమకపత్రం అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ చారి మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి అప్పగించినా బాధ్యతను పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డికి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మధగోని నాగార్జున కి ధన్యవాదాలు తెలిపారు.

# ఎజెండాలోని 30 అంశాలకు కౌన్సిల్ ఆమోదం...

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు, జిల్లాలోని మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున ఆధ్వర్యంలో పురపాలక సంఘ కాన్ఫరెన్స్ హాల్ లో కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ.. శానిటేషన్, వీధి దీపాలు, వీధి కుక్కల బెడద, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనాలు, తదితర పలు అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. అదే విధంగా మొత్తం (22 అంశాలు ం 8 టేబుల్ ఎజెండా, మొత్తం = 30) ఎజెండా అంశాలను ప్రవేశపెట్టగా, 30 అంశాలను కౌన్సిల్ ఆమోదించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏఈ మహిపాల్ యాదవ్, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబర్లు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో 150 మంది విద్యార్థులకు బెల్టు , టై ఉచితంగా పంపిణీ

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం లోయపల్లి జడ్.పి.హెచ్.ఎస్ , ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నాడు బీజేపీ నాయకులు కారింగు రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఉచితంగా బెల్టు , టై 150 మంది విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ యాజమాన్యం , ఉపాధ్యాయులు సహకరించినారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న యువకులు ఈ కార్యక్రమంలో లోయపల్లి బిజెపి గ్రామ కన్వీనర్ మోర శ్రీశైలం , మాజీ కన్వీనర్ కర్నాటి సురేష్ బూత్, అధ్యక్షులు చెరుకు జంగయ్య , కొప్పుల జనార్ధన్, దోసపాటి కిరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దివ్యాంగులు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

మహా సిమెంట్ వారి సహకారంతోశ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ విజయనగరం వారి ఆధ్వర్యంలో సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం బుధవారం రోజున సూర్యపేట జిల్లా కేంద్రంలోని %మీూా% క్యాంప్ కార్యాలయం పక్కన ఉన్న మిర్చీ యాడ్ లో నిర్వహించడం జరుగుతుందని,ఎవరైనా దివ్యాంగులు ఉన్నట్లయితే ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు అందించే పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 2016 చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు నిర్వాహకులు డా, షైక్. నయీమ్ .చిలక నాగేశ్వరరావు తదితర సభ్యులు పాల్గొన్నారు .ఈ ఎంపిక శిబిరంలో పాల్గొనదలచిన వారు సంబంధించిన జిరాక్స్ కాపీలు 1. సదరం సర్టిఫికెట్ 2.ఆధార్ కార్డు. 3.రేషన్ కార్డు 4. రెండు పాస్ ఫోటోలు తీసుకొని రావాలని అన్నారు.



# ఆర్య జనని ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీలకుశిక్షణ శిబిరం

## గర్భిణీ స్త్రీలు పోషకాహారం తో పాటు జీవనశైలి విధానంలో ఒత్తిడిని తగ్గించుకోవాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్

**కోదాడ అక్షిత ప్రతినిధి**






ఆర్య జనని ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు కాశీనాథం ఫంక్షన్ హాల్ లో మంగళవారం శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువు గర్భంలో ఉన్నప్పుడు తల్లి మంచి పోషకాహారం తీసుకున్నప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుంది అన్నారు అదేవిధంగా మంచి గ్రంథాలు మంచి పుస్తకాల చదవడం వల్ల శిశువు ఆరోగ్యంతో మంచి తెలివితేటలతో జన్మిస్తారని తెలిపారు గర్భిణీ స్త్రీలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు అదేవిధంగా మరొక ముఖ్య అతిథి డాక్టర్ అపూర్వ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు జీవనశైలి విధానం ఒత్తిడిని తగ్గించుకునే ప్రక్రియలు జ్ఞానం ఎక్సర్సైజులు దినచర్య ప్రణాళిక ఆహారపు నియమాల గురించి ఆమె ప్రసంగించారు ఇట్టి కార్యక్రమానికి దాతలు సంకల్ప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రవికుమార్ ఆర్యవైశ్య మహిళా కిడ్స్ పబ్బా గీతా దేవి టీమ్స్ సౌజన్యంతో 600 మంది గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు అనంతరం దాతలను ట్రస్ట్ వారు ఘనంగా సత్కరించారు అదేవిధంగా ట్రస్ట్ వారు గర్భిణీ స్త్రీలకు డ్రై ఫ్రూట్స్ తో తయారుచేసిన కిట్లను అందరికీ పంపిణీ చేశారు కార్యక్రమంలో ముఖ్య అతిథులు స్వామి వినిశ్చలానంద మహారాజ్, ఆర్య జనని ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి అనుపమ శశిధర్ రెడ్డి, డాక్టర్ జ్యోతిర్మయి, సంకల్ప మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ వర్మ, ఆగేరు శారద బొడ్ల భాగ్యలక్ష్మి, కన్యాకుమారి, లావణ్య, శ్రీమతి మల్లెల రజని ,కర్రీ సుబ్బారావు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు కొండ్లె రవికుమార్ పాల్గొన్నారు.

# స్మితా సబర్వాల్ చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలి

## ప్రియదర్శిని మేడి బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



బాధ్యతాయుతమైన ఐ. ఏ. ఎస్. అధికారి స్మిత సబర్వాల్, వికలాంగుల పట్ల చేసిన అనుచిత వాఖ్యలు, వెంటనే వెనక్కి తీసుకొని, వికలాంగులకు క్షమాపణ చెప్పాలని ప్రియదర్శిని మేడి బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ వ్యాఖ్యలు ఉన్నాయని రాజ్యాంగ విలువలకి తూట్లు పొడిచే విధంగా స్మిత్ సబర్వాల్ గారు మాట్లాడటం గర్హనీయం. అవకాశాలు కల్పిస్తే ఎవరైనా ఏదైనా సాధించగలం అనే నమ్మకాన్ని రాజ్యాంగం ద్వారా పొందుపరచడం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఎందరో వికలాంగులు విభిన్న ప్రతిభను కనబర్చి, చరిత్ర పుటల్లోకి ఎక్కిన సంఘటనలు స్మిత సబర్వాల్ మరవరాదని ఆమె అన్నారు. మీరన్నట్టు నిజంగా బ్యూరోక్రాట్లు అంతే సమర్థవంతంగా రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగకుండా పనిచేస్తూ ఉంటే ఇప్పటికే మన దేశ కరెన్సీ డాలర్ తో సమానం అయి ఉండేది. ఇంత గొప్ప స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తి ఇంత సంకుచితంగా ఆలోచించటం శోచనీయం. వికలాంగుల సమాజానికి స్మిత సబర్వాల్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిచో బి ఎస్ పి పార్టీ ఆద్వర్యంలో ఆందోళనలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు యువత పాటుపడాలి

## మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దు

## ఎస్.ఐ పి.మల్లయ్య

## భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో అవగాహన సదస్సు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**




మాదక ద్రవ్యాలు,గంజాయి,మత్తు పదార్థాలకు అలవాటుపడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని స్థానిక ఎస్.ఐ పి.మల్లయ్య అన్నారు. మునిపంపుల గ్రామంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో మాదకద్రవ్యాలు,గంజాయి,మత్తు పానియాలు, ముడనమ్మకాల నిర్మూలన విద్యార్థులు, యువకుల పాత్ర పై నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత మాదకద్రవ్యాలకు వ్యసనపరులుగా మారుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.బాగా చదివి ఉద్యోగం సాదిస్తే ఆ కుటుంబంలో రాబోయే తరం బాగుపడుతుంది కాని మత్తుకు బానిసైతే తన కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. మన చుట్టూ ఉన్న సమాజాన్ని నేటి యువతనే కాపాడుకోవాలన్నారు. అదే విదంగా సైబర్ క్రైంల పట్ల జాగ్రతగా ఉండాలని అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి చేప్పమంటే చెప్పవద్దు స్థానిక పోలీస్ స్టేషన్ కు పిర్యాదు చేయాలన్నారు. యువతను చైతన్యం చేసి మత్తుబానిసనుండి దూరం చేసేందుకు భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయమన్నారు.

## శాస్త్రీయ ఆలోచన పెంచుకోవాలి



## విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్

యువత మూడనమ్మకాలను పారద్రోలి శాస్త్రీయ ఆలోచనను పెంపొందించుకోవాలని విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు తాటి రమేష్ పిలుపునిచ్చారు. సదస్సుకు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో మూడాచారాలు,ముడభక్తి పెరిగిపోతుందన్నారు. మంత్రాల పేరుతో నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో హత్యలు జరుగుతున్నవి,బాబాలు,స్వాములు పేదల బలహీనతను ఆసరాగా చేసుకుని ఆర్థిక దోపిడి చేస్తున్నారన్నారు. యువత ప్రజలను చైతన్యం చేసేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం మ్యాజిక్ షో చేసి బాబాలు ప్రజలను ఎలా మోసగిస్తారో ప్రదర్శన ద్వారా కళ్ళకు కట్టినట్టు చూపించి మంటలను నోట్లో మగుతూ,నీళ్ళను మాయం చేస్తు,కొబ్బరికాయతో ఇంద్రజాలం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఐత విజయ్ కుమార్,ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్,విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు తొలుపునూరీ చంద్రశేఖర్,జంపాల అండాలు,శ్రీనివాస్, జితేందర్, నోముల రమేష్,భూడిద భిక్షం,బత్తిని సందీప్,పోగుల ఉపేందర్, ఉయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సద్దుల చెరువు అలుగును ఆక్రమించడంతోనే ఇండ్లు నీట మునుగుతున్నాయ్

## 450 మీటర్ల బాక్స్ డ్రైనేజీతో అధిక వరద నివారణకు చర్యలు

## మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో చాలాచోట్ల ఖాళీ స్థలాలు ఉన్నాయని వాటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఖాళీ స్థలాల యజమానులు ముందుకు వచ్చి తమ భూములను శుభ్రం చేసుకోవాలని మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 28వ వార్డులో మార్నింగ్ వాక్ నిర్వహించి ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. సద్దుల చెరువు నుంచి వచ్చే అలుగును కొందరు ఆక్రమించారని ప్రస్తుతం వారిని ఏమి అనే పరిస్థితి లేదని అన్నారు. అలుగు ఆక్రమించడంతో వరద నీరు ఇండ్లలోకి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధిక వరద వచ్చినప్పుడు తమ ఇండ్లన్నీ మునుగుతున్నాయని స్థానికులు చెప్పడంతో పరిశీలించడం జరిగిందని ఈ విషయమై ఏం చేస్తే బాగుంటుందోనని అధికారులతో మాట్లాడి దాదాపు 450 మీటర్లు బాక్స్ డ్రైనేజీ కడితే అధిక వరద నుంచి రక్షణ పొందే అవకాశం ఉంటుందన్నారు. బాక్స్ డ్రైనేజీ పనులు జరిపెందుకు చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే వెంచర్లు చేసిన వాళ్లు నాలాను పక్కకు తిప్పడంతో ఇలాంటి సమస్యలు వస్తున్నాయని అన్నారు. సూర్యాపేటలో పరిశీలిస్తే చాలా చోట్ల ఖాళీ స్థలాలు దర్శనమిస్తున్నాయని కంప చెట్లు మొలిచి నీరు నిలిచి దోమలు పెరగడంతో ప్రజలు నానా అవస్తలు పడుతున్నారని అన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు ఖాళీ స్థలాలకు వియల్టి కట్టుకుంటేనే మీయొక్క భూమికి హక్కు వస్తుందని అలాగే ఖాళీ స్థలాల్లో చెట్లు తొలగించి శుభ్రం చేసుకుంటే దోమల నుంచి కూడా నివారణ చేసుకోవచ్చున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ను అడగగా ఖాళీ స్థలాలు ఎవరి పేరు పైన ఉన్నాయో సమాచారం లేదని చెప్పారని ఖాళీ స్థలాల యజమానులు వెంటనేమీస్థలాలనుశుభ్రంచేసుకుంటేబాగుంటుందన్నారు. అధికారులకు కొన్ని టెక్నికల్ సమస్యలు ఉన్నాయని ఖాళీ స్థలాలు ఉన్నాయి తప్ప యజమానులు, హద్దులు తమకు తెలియదని చెప్పడంతో నోటీసులు ఇచ్చి చేస్తే వారి భూములు కూడా సురక్షితంగా ఉంటాయని చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుతం మార్కెట్లో తక్కువ ధరతో పికాస్ట్ కూడా వచ్చాయని కాబట్టి మీ యొక్క భూములకు కాంపౌండ్ వాళ్ళు%జీ% పెట్టుకుని శుభ్రం చేసుకుంటే ఎలాంటి సమస్యలు ఉండవని ఖాళీ స్థలాల యజమానులు తక్షణమే స్పందించి తమ ప్లాట్లను శుభ్రం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వేనా రెడ్డి ఏఐసీసీ సభ్యుడు సర్వోత్తమ్ రెడ్డి, కౌన్సిలర్లు కక్కిరేణి శ్రీనివాస్. చిలువేరు లక్ష్మీకాంతమ్మ, పట్టణ అధ్యక్షుడు అంజలి, మాజీ కౌన్సిలర్ బైరు దుర్గయ్య గౌడ్, శబరి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారి నుండి క్షేత్ర సిబ్బంది వరకు తమ పరిధిలో విస్తృతంగా పర్యటించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే వెంకటరమణ మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు దుగ్గొండి నల్లబెల్లి కేశవాపూర్ ఆరోగ్య ఉప కేంద్రాలు చాపల బండ తొగర్రాయి లలో విస్తృతంగా పర్యటించి వైద్య ఆరోగ్యశాఖ ప్రజలకు అందించవలసిన సేవల గురించి తెలుపుతూ వర్షాకాలంలో సాధారణంగా అంటివ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, రక్త విరోచనాలు నీళ్ల విరోచనాలు, హెపటైటిస్ బి మొదలగు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నదనీ కాబట్టి ఇంటింటి సర్వే చేసి జ్వరగస్తులను ముందుగానే గుర్తించి వ్యాధులు నిర్ధారించి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. గర్భిణీ స్త్రీలకు అందించవలసిన సేవలను క్రమము తప్పకుండా అందించాలని తెలిపినారు. ప్రతి గర్భిణీ స్త్రీని ప్రభుత్వ దావకానాలలో ప్రసవించటట్లు ప్రోత్సహించాలని కోరినారు. 30 సంవత్సరాల పైబడిన వారందరికీ నిర్ధారణ పరీక్షలు చేసి వారికి హైపర్ టెన్షన్, మధుమేహము, క్యాన్సర్, మెదడుకు సంబంధించిన ఎలాంటి రోగాలు ఉన్నా కూడా వైద్యాధికారితే పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు అందించాలని తెలిపినారు. ఎవరైనా సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరినారు. ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు తమ విధులను సమయ భావన పాటించకుంటే వారి పైన తగు చర్యలు ఉంటాయని వారి పై అధికారుల సమక్షంలో చర్యలు తీసుకుంటామని తెలిపినారు . ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు , సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

## - బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాంపల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తుని అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. గిరిజన గ్రామాలకు సంబంధించి బడుగు బలహీన వర్గాలకు నిరుపేద విద్యార్థులకు ఉన్నటువంటి మండలం నాంపల్లి కాబట్టి వారి భవిష్యత్తు పై దృష్టి ఉంచి పై చదువుల కొరకు దూర ప్రాంతాలకు వెళ్లలేక అర్థిక ఇబ్బందులు ఎదురై చదువుకు దూరం అవుతున్న విషయాన్ని ప్రభుత్వం ఇకనైనా గుర్తించాలన్నారు. మూడు జూనియర్ కళాశాలలు ఉన్న నాంపల్లిలో ప్రతి సంవత్సరం 500 నుండి 700 వరకు విద్యార్థులు ఇంటర్ విద్య పూర్తి చేసి పై చదువుల నిమిత్తం హైదరాబాదు,దేవరకొండ, మాల్,నల్లగొండ లాంటి ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక ఎంతోమంది విద్యార్థులు కూలీలుగా మారాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది మరి అమ్మాయిను అయితే చిన్న వయసులో పెళ్లి చేసి పంపే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నాంపల్లి మర్రిగూడ, గుర్రంపోడ్,చింతపల్లి మండలాలకు గాను నాంపల్లి మండల కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను ఏర్పాటు చేసి మా యొక్క పేద విద్యార్థుల భవిష్యత్తుకు తొడ్పాడాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. లేని యెడల రానున్న రోజులలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చెప్పడతామని ప్రభుత్వంని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, చిరుమామిళ్ల గిరిబాబు,పోలగోని శ్రీకాంత్,కార్యదర్శి వల్లపు కోటేష్, ప్రధాన కార్యదర్శిలు మేకల శ్రీకాంత్, మరుపాకల శివ గౌడ్,కోరే సైదులు,కొత్ర శ్రీకాంత్,కర్నాటి సాంబాశివ,నాంపల్లి శంకర్,సీతారాం, ధరమ్ సింగ్, వేముల స్వామి,గుండమళ్ళ మహేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం లేని బడ్జెట్...

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డివిమర్శించారు. ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక బడ్జెట్ అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో ఏడాది పాటు ఆందోళన చేసిన సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీల ప్రస్తావన ఈ బడ్జెట్ లో లేకపోవడం దేశంలో ఉన్న రైతాంగాన్ని మోసంచేయడమేననిఆరోపించారు. వ్యవసాయ రంగానికి నిధులుపెంచేందుకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు నిధులు కేటాయింపు సరిగా లేదన్నారు. బడా కార్పొరేట్ శక్తులకు ఈ బడ్జెట్ లో రాయితీలు కల్పించారని ఆరోపించారు. రైతు పండించిన పంటలకుకనీస మద్దతు ధరగురించి ప్రస్తావన లేదన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

అన్నదానానికి దాతలు సహకరించాలి

అన్నదాన నిర్వాహకులు దేవరట్టి హనుమంతరావు

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తుల కొరకు అన్నదానం ప్రారంభించి 105వ మంగళవారం, మూడవ సంవత్సరం ప్రారంభం సందర్భంగా దాతలు ఓరుగంటి.స్వర్ణలత జ్ఞాపకార్థం ఆమె భర్త ఓరుగంటి. కృష్ణమూర్తి, అమెరికాలో ఉంటున్న పెద్ది. హరిణి జన్మదినం సందర్భంగా ఆమె తల్లిదండ్రులు పెద్ది. శేషు, శారదా, నెలవారి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి. హనుమంతరావు ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిశునికి సువర్ణ కొమ్మ తీర్థం

## భక్తుల గోవింద నామాలతో మారు మోగిన స్వర్ణగిరి క్షేత్రం

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి క్షేత్రంలో మంగళవారం రోజు ఉదయం 5 గంటలకు ఆలయ వేద పండితులు సుప్రభాత సేవను నిర్వహించారు. అనంతరం లక్ష్మీ అమ్మవారు కొలువై ఉన్న గో పృష్ట దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించారు. 6 గంటలకు వెంకటేశ్వర స్వామి వారికి ఆలయ వేద పండితులు వేదమంత్రాలతో సువర్ణ కొమ్మ తీర్థ కార్యక్రమాన్ని గావించారు. అనంతరం మాడ వీధుల ప్రదక్షణతో మేళ తాళాల నడుమ స్వామి వారికి పలు రకాల పూలదండలతో తోమాల సేవను నిర్వహించిన అనంతరం వేయి నామాలను పఠిస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సహస్రనామార్చన నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ కార్యక్రమంలో భాగంగా కళ్యాణ మండపంలో ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే వేదమంత్రోత్సవాల మేళా తాళాల నడుమ భక్తులందరూ తిలకిస్తుండగా శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలు మంగమ్మల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిత్యాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3 వేల మందికి పైగా భక్తులు స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు తెలిపారు. నేటి సాయంత్రం 5 గంటలకు స్వర్ణగిరిశున్ని ఆలయ మాడ వీధుల్లో ఊరేగిస్తూ భక్తులందరూ గోవింద నామాలను పఠిస్తూ మేళతాళాల నడుమ తిరువీధి ఉత్సవ సేవను ఆలయ నిర్వహకులు నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామి వారికి సహస్ర దీపాలంకరణ సేవ మరియు నాదనీరాజనం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.





# నిర్దేశించిన మెనూ ప్రకారం చిన్నారులకు ఆహారం అందించాలి...

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం నాడు, జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద గల మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న బాల సదనాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా బాల సదనంలోని అన్ని గదులను పరిశీలించి, పిల్లలకు అందిస్తున్న ఆహారం, అలాగే వారికి అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.సీసీ కెమెరాలను పర్యవేక్షించి, విధులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. నైట్ వాచ్ మెన్ తప్పనిసరిగా సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు బాలసదనంలో ఉండాలన్నారు. నిర్దేశించిన మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించాలని సదనం సూపరింటెండెంట్ ను ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్ నెంబరు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, ఇతర ఎమర్జెన్సీ నెంబర్లు అన్నీ కూడాను డిస్ప్లే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, బాలసదనం బిల్డింగ్ పెండింగ్ మరమ్మతులన్నీ పూర్తి చేయించాలని ఆదేశించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, ఎఫ్ఆర్వో రాజు, బాలసదనం సూపరింటెండెంట్ వెరోనిక, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ 123 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మారుతి కుమార్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నల్లగండ్ల లోనితన కార్యాలయంలో మంగళ వారం రోజున కాంగ్రెస్ పార్టీ హైదర్ నగర్ 123 డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా హైదర్ నగర్ కి చెందిన మారుతి కుమార్(జర్నలిస్టు)కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ పదవి ఇవ్వడానికి కారణం గత కొన్ని సంవత్సరాల నుండి ఈయన పార్టీపై చూపిన అభిమానంతో పాటు గెలవడానికి పడ్డ శ్రమ అంతా ఇంకా కాదని చూసుకొని ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. నాపై విశ్వాసం ఉంచి ఈ పదవి ఇవ్వడానికి సహకరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్, శేర్లింగంపల్లి నియోజక వర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ కు నా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసు కుంటున్నాను. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పార్టీష్టత కోసం కృషిచేసి వాటి బలోపేతానికి నా వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా సోదరులు జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేసు కుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్, నాయకులు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల చేసిన సేవలు మరువలేనివి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను కక్కిరేణి ప్రాథమిక పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయలు ఉపేందర్ జి అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సమావేశంలో 12 సంవత్సరాలు కనక సేన ని గ్రామంలోని పెద్దలు ,ఉపాధ్యాయ బృందంచే ఘనంగా సత్కరించి వీడ్కోలు పలుకుతూ నూతన ఉపాధ్యాయుల నూతన ఉపాధ్యాయులకు ఆహ్వానం తెలియడం జరిగింది.సందర్భంగా ఉపాధ్యాయులు నిబద్ధత కలిగి ఉండి విద్యాభివృద్ధికి విశేష కృషి కృషిని గ్రామ పెద్దలు పాఠశాల యాజమాన్యం వారి సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది.పాఠశాల అభివృద్ధి కొరకు దాతలు ముందుకు వచ్చి కంప్యూటర్ ఎల్ఈడి , టీవీ హామీ ఇచ్చిన గ్రామ పెద్దలు పిట్ట రాంరెడ్డి , రామేశ్వరరావు గార్లకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిల్లా ప్రేమలత మురళీకృష్ణ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ,ప్రద్యుమ్న చారి , మాజీ చైర్మెన్ వేముల దయాకర్ , ఉపాధ్యాయులు గణేష్ ,గోపాల్ రెడ్డి , కృష్ణ , స్వర్ణ లత, రాజబాబు , శ్రీనివాసరావు , వేముల సైదులు, అంగన్వాడీ టీచర్స్ ఉమ , యశోద , సుధా మల్లిక , ధనమ్మ ,సుభద్ర పాల్గొన్నారు.

